
41926


స్రవంతి
సాహిత్య మాసపత్రిక




హైద్రాబాద్ హిందీ ప్రచార సంఘం
సంపాదకులు
శ్రీ ఆంజనేయశర్మ
శ్రీ దాశరధి

చేనేత వస్త్రాలను కొనండి



చేనేత వస్త్రాల లయతాళాలే గ్రామీణ గృహాలలోని

సంగీతము;

చేనేత పరిశ్రమను ప్రోత్సహించి, లక్షోపలక్షల

ప్రజలకు పని కల్పించండి

మన హైదరాబాదు

"కేంద్ర చేనేత సహకార సంఘము"

తగ్గింపు ధరలలో

అందమైన: మన్నికైన: కానుకలకు, పెళ్లిళ్లకు, నిత్యోపయోగానికి

ఉపకరించు వస్త్రాలను తయారుచేస్తున్నది

ఒకసారి మా విక్రయశాలలను సందర్శించండి

నారాయణగూడ * సుల్తాన్‌బజార్ * మహంకాళీవీధి, (సికింద్రాబాదు)

విషయ సూచిక

ఆశీస్సు, సమీక్షలు

ఆంధ్రకుటీరం. హనుమాన్ టేకడీ 14-4-54

ఆర్యవరులారా, వందనములు

తమరు దయతో పంపిన "స్రవంతి" సంచిక అందినది. ఇందలి విషయములను చూచి ఆనందించితిని.

ఈ చిన్న మాసపత్రిక తమ యువకుల సంపాదకత్వమున అభివృద్ధిగాంచుచున్నట్లును, హైదరాబాదునగరమున తెలుగు మాసపత్రికయొకటిలేని లోపమును తొలగించునట్లును దైవమనుగ్రహించుగాక!

విధేయుడు

మాడపాటి హనుమంతరావు.

ఆంధ్ర ప్రభ (18-4-54)

శ్రీయుతులు వేమూరి ఆంజనేయశర్మ, దాశరథి కృష్ణమాచార్యులుగార్ల సంపాదకత్వాన, హైదరాబాదు హిందీప్రచారసభ పక్షాన ప్రకటించబడుతున్న స్రవంతి సాహిత్య మాసపత్రిక తొలిసంచిక మా కార్యాలయం చేరింది.

మల్లవరపు విశ్వేశ్వరరావు గారి పరిణతి (కవిత) శ్రీ నరసింగరావు మాన్వి గారి ఆధునిక కన్నడ సాహిత్యంలోని వివిధరీతులు, శ్రీమతి నాయని కృష్ణకుమారి గారి చైత్రలక్ష్మి (భావరూపకం) శ్రీ పల్లా దుర్గయ్యగారి నవోదయం (కవిత) శ్రీ వేమూరి ఆంజనేయశర్మ గారి సర్రియలిజం, శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారి పరిత్యక్తను (కథ) పుస్తకపరిచయం ఉన్నాయి. పరిసర ప్రాంతీయభాషల సౌరభాలు గూడా అందజేయడం పరమలక్ష్యంగా పెట్టుకొన్న ఈ పత్రిక ఆంధ్రుల మన్ననలను పొందుతుందనడం నిస్సందేహం.

ప్రజాపత్రిక
(24-4-54)

"ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘం "స్రవంతి" అనే సాహిత్య మాసపత్రికను వెలువరిస్తుందని ఆంధ్రలోకం ఇదివరలో ఎదురుచూచింది. ఎందుచేతనో వారా ప్రయత్నం విరమించారు. ఇప్పుడు హైదరాబాదు హిందీ ప్రచారసంఘంవారి ద్వారా ఆ సంకల్పం నెరవేరింది. ఉన్నతమైన ఆశయాలతో, సౌమ్యమైన రూపాన, జయచైత్రంలో ఈ తొలిసంచిక వెలువడింది.

సంపాదకులిద్దరూ ఉత్తమసాహిత్యారాధకులు, ఉత్సాహపూరితులు. "ఉత్తమసంస్కారం గలిగిన సాహితీవేత్తల అమూల్య రచనలే జీవనంగా, బహుజనానికి విజ్ఞానాన్ని ప్రసాదించి, భారతీయ సంస్కృతికి ప్రతిబింబప్రాయమై" వెలుగొందుతూ, "వర్తమానకాలీన సాహితికి కొలమానంగా ఉండే రీతిని దీనిని మలచాలె" అని గిరి ఆశయం. సాహిత్యరంగంలో నవ సోపాన ప్రాంతీయాల ఆకాంక్షలనూ, ఆవేశాలనూ మన తెలుగులోనూ వీలుగా, కన్నడమూ, మహారాష్ట్రమూ, హిందీ, ఉర్దూ మున్నగు భాషలలోని వైశిష్ట్యాన్ని వ్యక్తపరిచే రచనలనుకూడా వీరు "స్రవంతి" లో ప్రచురింపదలచారు.

ఈ తొలిసంచికకు శ్రీ వల్లవరపు విశ్వేశ్వరరావుగారి "పరిణతి" అనే ఉగాదిగీతం, శ్రీ పల్లా దుర్గయ్యగారి "నవోదయం" అనే గేయం, శ్రీ నాయని కృష్ణకుమారి గారి "చైత్రలక్ష్మి" అనే భావరూపకం, శ్రీ ఇల్లిందల సరస్వతీదేవి గారి "పరిత్యక్త" అనే కథ వన్నెగూరుస్తున్నాయి. ఆధునిక కన్నడసాహిత్యంలోని వివిధ రీతులను గూర్చి శ్రీ మాన్వి నరసింగరావుగారు ఒక వ్యాసం వ్రాశారు. "సర్రియలిజం" మీద శ్రీ వేమూరి ఆంజనేయశర్మగారి వ్యాసం ఒకటుంది. విశ్వ సాహిత్యరంగంలో ఇటీవల ఎలాంటి నవలికలు బయలుదేరాయో ఈ వ్యాసం వ్యక్తం చేస్తోంది. కాని, వీటి సమగ్రస్వరూపం సరిగా బోధపడాలంటే ఇలాంటి వ్యాసాలింకా ఎన్నో వెలువడి ఒక గొప్ప సాహిత్యమథనం జరుగవలసిన అవసరం ఉంది. "స్రవంతి" ఇందుకు పూనుకొనును గాక అని ఆశిస్తున్నాము.

ఆంధ్ర పత్రిక.
(25-4-54)

ఇది హైదరాబాదు హిందీప్రచారసంఘం వారు ప్రచురించే సాహిత్య మాసపత్రిక.

దీనిలో నేటి ఉత్తమ సాహిత్యరచనలేగాక ఇతర రాష్ట్ర సాహిత్యరచనలు కూడా క్రమంగా ప్రచురించదలచుకొన్నామని సంపాదకులు తెలియజేస్తున్నారు.

దీనిలో శ్రీ వేమూరి ఆంజనేయశర్మగారి 'సర్రియలిజము' శ్రీ నరసింగరావు మాన్వి గారి ఆధునిక కన్నడసాహిత్యములోని వివిధరీతులు ప్రత్యేకంగా పేర్కొనదగిన రచనలు.

సంవత్సర చందా
రూ. 2-0-0

విడి ప్రతి
రు. 0-4-0

స్రవంతి

సంపుటం ౧ వైశాఖమాసము, జయ సంవత్సరము సంచిక ౨

సంపాదకీయం

పి. ఇ. యన్. సంస్థ వార్షిక సమావేశం

ఏప్రియల్ ౧౦ వ తేదీన అన్నామలై విశ్వవిద్యాలయ భవనంలో పి. ఇ. యన్. సంస్థ వార్షిక సమావేశం ఆచార్య రాధాకృష్ణగారి అధ్యక్షతను జయప్రదంగా జరిగింది. జవహర్ పండితుడు ఈ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సంస్థ ౧౯౩౩ లో ప్రారంభింపబడి నాటినుండి నేటివరకు భారతీయ సాహిత్యానికి అమూల్యమైన సేవను జేస్తున్నది. మేడమ్ సోఫియావాడియా కార్యదీక్ష ప్రశంసనీయం. ఈ సంస్థకు ప్రాణం ఈవ్యక్తి.

భారతదేశంలో, విభిన్నభాషలలో సజీవ సాహిత్యసృష్టి జరిగింది. వివిధ భాషలలో ప్రతిభావంతులైన కవులు, రచయితలు ఉద్భవించారు. భాషాభేదం వలన ఒకభాషలోని రచయితలతో ఇంకొకభాష వారికి పరిచయం లేకుండా పోయింది. రవీంద్రుడు కేవలం బెంగాలీలోనే రచనలు చేసి, ఆయన రచనలు ఇంగ్లీషులోనికి అనువదితాలై విశ్వంముందుకు రాకపోయినట్లయితే ఇతర భాషా కవులవలె ఆయన గూడా అజ్ఞాతంగా ఉండిపోయేవాడే. ప్రకాశం తానంత తానే కాంతిని విరజిమ్ముతుందనే మాట నిజమే అయినా కొంతవరకు దోహదం గూడా అవసరమే. కనుక రచయితల నందరినీ ఒకచోటికిచేర్చడం, ఒకరి రచనాగత వైశిష్ట్యాన్ని ఇంకొకరు తెలుసుకొనేటట్లు చేయడం చాలా అవసరం. పి. ఇ.-యన్. సంస్థ ఈ మహాదుద్దేశ్యంతో స్థాపించబడి చేతనైన కృషి చేస్తున్నది. ఈ మహదాశయంతోనే శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావు గారు "త్రివేణి"ని నడిపించారు. ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా వారు ఆపత్రికద్వారా భారత సాహితికి అకుంఠితసేవ జేశారు. ఇంగ్లీషు ప్రజలభాష కాకపోవడం వలనా,

అందరికీ అందుబాటులో లేకపోవడంవలనా సామాన్యజనం ఆ సేవను ఉపయోగించుకొన లేకపోయింది. జనసామాన్యానికి ఈ సేవాఫలితాన్ని అందించడానికి విశేషమైన కృషి జరగవలసిఉన్నది. స్వాతంత్ర్యం లభించిన తరువాత ప్రజలూ, ప్రభుత్వమూ సాహిత్యవికాసానికి ప్రయత్నం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం వారు సాహిత్య ఎకాడమీని మొన్నమొన్ననే ప్రారంభించారు. ఈ ఎకాడమీవారు జాతీయభాషగా హిందీ గుర్తించబడినది గనుక ప్రాంతీయభాషా సాహిత్యసంపదను హిందీలోనికి అనువదింపజేసి తద్వారా భారతీయ సాహిత్యసృష్టికి తోడ్పడతామని ప్రకటించారు. అందుకు కేంద్ర ప్రభుత్వానికి అభినందనాలు. కాని ప్రభుత్వం నడిపే సంస్థలమీద ఎందుకో ప్రజలకు ఆదరణ కలుగడంలేదు. ప్రభుత్వం చేసే పనులమీద విశ్వాసం గూడా కలుగడం లేదు. దానికి కొంత కారణం అధికారుల మనస్తత్వమేనని అనిపిస్తుంది. మొన్నమొన్ననే ఢిల్లీలోజరిగిన సాహిత్యఎకాడమీకి ప్రాంతీయ ప్రభుత్వాల తరఫున ఒక్కొక్కప్రతినిధినీ, విశ్వవిద్యాలయాల తరఫున ఒక్కొక్కప్రతినిధినీ పంపమని కేంద్రప్రభుత్వం ఆదేశించింది. విశ్వవిద్యాలయాలు కొంత వరకు భాషావ్యాసంగం చేసినవారిని ప్రతినిధులుగా పంపినవి. కాని ప్రభుత్వాల పక్షాన విద్యాశాఖ డైరెక్టర్లూ, విద్యాశాఖ కార్యదర్శులూ, చివరకు ఒకమంత్రి ప్రతినిధులుగా హాజరైనారు. జవహర్ పండితుడు ఈ ప్రభుత్వాధికారులనందరినీ చూచి విసిగి కసరినట్లు తెలుస్తున్నది. ఆంధ్ర ప్రభుత్వం ఒక అకాడమీని పెడుతుందట. లలితకళలకుకూడా ఏదో చేయబోతున్నామని ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారు ఒక ప్రకటన చేశారు. ప్రభుత్వం ఈపనులన్నీ చేయవలసిందే. ఆంధ్ర ప్రభుత్వం విద్వాంసుల, రచయితల సమ్మతితో జాతి, మత, కుల, ప్రాంత విభేదాలు లేకుండా అకాడమీని రూపొందించగలదని ఆశిస్తున్నాము. కాక ఆంధ్ర ప్రభుత్వంవారు తెలుగుభాషా సమితిలాంటి సంస్థల ద్వారా వాటి కార్యక్రమాలనూ, నిర్వహణ విధానాన్నీ స్పష్టపరచి సేవ చేయించవచ్చును. హైద్రాబాదు ప్రభుత్వం వలెనే సాహితీసంస్థలకు విరాళా లిప్పించిగూడా కొంత తోడ్పడవచ్చును. హైదరాబాదుప్రభుత్వం ప్రత్యేకమైన పనులను నిర్ధరించి విరాళం యివ్వడం లేదు, అదిగూడా అంత యుక్తంగా కనపడడం లేదు. ఒకటి లేక కొన్ని పనులనిర్ధరించడం, సంస్థల ఆర్థిక వ్యవహారాలపై అప్రత్యక్షంగానైనా కొంత దృష్టిని ఉంచడం ప్రభుత్వానికి అవసరం. ఆనాడు సంస్థల శక్తి పెరిగి—అంతర్విభేదాలు తొలగి ఎక్కువగా కృషిచేయ గలుగుతవి.

సహజసుందరి

శ్రీ వానమామలై వరదాచార్యులు

[పోతనకు బీద బాలిక కనుపించుట]

అంతట వీథిలోని జనమంతయు విస్మితదృష్టితోడ న
త్యంతము గాంచుచుండె నెటునుండని వేలికచుట్టి వచ్చు నా
యింతిని నూత్నయౌవన లతేందిర కౌగిట చెంగలించు పూ
బంతిని కంతుదంతి నతిపావనరూప సుధాస్రవంతినిన్

లేత వయసు వన్నెపూతబెట్టుట నెంతొ
నిండుపారి మిసిమి నిగ్గుదేరి
పొసగ నచ్చులోన పోతబోసిన దేవి
మూర్తివోలె రూపు మురువు గొలుపు.

ఒక్కెడ నాగు గున్నలయి యూగగ బాహు లరంటి బోది యం
జిక్కని వంపు సొంపుల సృజించెడి యూరుయుగంపు ముద్దు, కే
ల్సొక్కలుగల్గు సిస్తుల మనోజ్ఞ పయోజ భరమ్ము రమ్ముమై
సొక్కరవం జలింప హాయలొప్పెడి హంసిక పోలె నేగుచున్

మట్టిబారియున్న మణి దర్పణమ్మయు
మబ్బుగ్రమ్ము చంద్ర మండలమ్ము
మాసి మడత విడిన మరు పట్టుపుట్టమో
యనగ — దిద్దుకొనని అందరూపు

నెఱి కురుల్ దువ్వదు సరిసేయ దైనను
సిగముడి తానెంతొ చెలువు గులుక
కనుల కాటుక దిద్దుకొనగ లేదైనను
లోలేక్షణము లెంతొ లోభపెట్టు
నగనాణె మేని తోడుగ నుండదైనను
కొసరించు చిరునవ్వు ముసురుకొనును

దినమంత నెండ నుండినను పొంకపుమేని
నిగ్గులాక్షించు నేత్రయుగళి

నుదుట నొక చుక్క బొట్టిడ నదియె చాలు
కొట్టవచ్చు లక్షల సొమ్ము పెట్టినట్లు
పిక్కలు గుత్తపు రవికలో చికిలి చేయు
మరు కటారియై మెరసెడి మగువ వయసు.

పుట్టుచక్కందనములోని గుట్టు విప్పు
నిండు ప్రాయమ్ము మేన దాగుండలేక
ఉరుకులాడు చేతుల గప్పి యురము కరము
దాచుకొని యేగు నాటిన తరుణి తాను

తన్నెవ్వ యెవరకు తెలియను కన్నువేసిన
బ్రతుకేటి కన్నట్టు బాధపడును
కాల్పించు చీరెను గలుగు స్త్రీ లెదురైన
దొంగ తానైనట్లు క్రుంగి పోవు
ఊరి పెద్దలుదారి తారసిల్లిన యంత
తలపోయునట్లు చిత్తమున దలచు
ఈ బాధ లన్నియు నెరుగని పశుజన్మ
మెయిపాళ్ళ తనకన్న నయము మనుకొను

జనము లేనిచో తలయెత్తి కనుచు ధృతిని
నెజిగ నెదో పీడ తప్పినట్లరుగు నివ్వి
యెవరి యెటులున్నను పెనిమిటి యుడుమ లెనను
జ్ఞప్తిరా పొట్ట గడచుటె చాలనుకొను

దృక్కుల గప్పు ముంగురుల దీసికొనంగఁ నెత్తనత్తరిన్
పక్కన నవ్వి ప్రాఙ్వివిక భామిని సుందర బాహుమూల మం
దొక్కక రేకు విప్పు కమలోదర శోభల బట్టి రచ్చపై
కెక్కగజేసె వేళ తెలవెయ్యది యూయువ మానరక్షకై

—“పోతన చరిత్రము” నుండి

మహారాష్ట్ర సాహిత్య ప్రారంభ యుగము

శ్రీ ఆర్. యస్. జోషి. M. A.

మహారాష్ట్ర భాష ప్రారంభ యుగాన్ని గురించి ఆలోచించడానికి పూర్వం ఆ భాషను మాట్లాడే ప్రాంతపు భౌగోళిక విస్తారాన్ని తెలుసుకోవడం అవసరం. ఇతర భాషలు మాట్లాడే వారు మహారాష్ట్రంలోనూ, మహారాష్ట్రులు ఇతర ప్రాంతాలలోనూ వ్యాపారపు పనులమీద నివసిస్తూ ఉన్నా స్థూలంగా మహారాష్ట్ర ప్రాంతం త్రిభుజాకారంలో ఉన్నది. పశ్చిమ తీరంలో దమణనుండి ప్రారంభమై గోవా, కార్వార్ వరకు ఒక భుజం. రెండో భుజం కార్వారు నుండి బయలుదేరి నిజాం రాజ్యాంతర్గతమైన మరాఠ్వాడా దక్షిణపు సరిహద్దునుండి ఈశాన్యంగా మధ్య ప్రదేశంలో ఉన్న సివనీ, ఛిందవాడా, బైతూల్ మొదలగు నగరాలవరకు వ్యాపించి ఉన్నది. మూడో భుజం ఈ పట్టణాలనుండి దమణ వరకు వ్యాపించి ఉన్నది. త్రిభుజాకారంగా ఉన్న ఈ భూభాగంలో మధ్యప్రదేశము, బొంబాయి, నిజాం రాజ్యాంతర్గతమైన మరాఠ్వాడా ప్రాంతాలున్నవి. మహారాష్ట్ర మనే పేరు చాలా ప్రాచీనమైనది కాదు. క్రీస్తుశకం ౫౦౫ లో వరాహమిహిరుడు తన గ్రంథంలో ఈ దేశాన్ని మహారాష్ట్రమని అన్నాడు. సత్యాశ్రయ పులకేశి బాదామీ కాలంనాటి ఒక శిలాశాసనంలో ఈ శబ్దం కనబడుతున్నది. పులకేశి ౬౧౧ లో శాసనం జేసినట్లు ఆధారాలు కనపడినవి. అంతకుపూర్వం ఈ ప్రదేశాన్ని దక్షిణాపథ మనే వారు. విదర్భ, అశ్మకం, కృష్ణానదీ ఉభయతీరాలకు సంబంధించిన కుంతలమనే ప్రదేశం ఈ దక్షిణాపథంలో ఉండేవి. మొన్న మొన్న జరిగిన జనాభా లెక్కల సేకరణనుబట్టి మహారాష్ట్ర భాష మాట్లాడేవారి సంఖ్య సుమారు రెండుకోట్ల పదకొండులక్షలని తేలింది.

అనేకమంది విద్వాంసులు ఎంత పరిశోధన చేసినా మహారాష్ట్రభాష ఏ శతాబ్దానుండి స్వతంత్ర రూపాన్ని ధరించిందో నిశ్చయం కాలేదు. అంతవరకు మరాఠీలో ప్రాచీన తమములుగా లభించిన గ్రంథములనుబట్టి చూస్తే అంతకంటే ప్రాచీనములైన గ్రంథములుగూడా ఉన్నట్లు కనపడుతున్నది. మహారాష్ట్రంలో అందరికంటే ప్రాచీనుడు ముకుందరాజ కవి. ఆయన రచించిన వివేకసింధువు, పరమామృతము, పంచీకరణము, మూలస్తంభము మొదలగు గ్రంథాలు వేదాంత శాస్త్రంలో ప్రామాణికమైనవి. ఇంతవరకు లభించినవాటిలో ఇవే మొదటివి. ఈ కవి ౧౧౭ నుండి ౧౧౯౬ వరకు జీవించి ఉన్నట్లు నిశ్చయమైనది. తరువాత జ్ఞానేశ్వరి ప్రముఖించబడినది. దీనినిబట్టి చూస్తే ముకుందరాజుకు పూర్వం మహారాష్ట్రభాష కొన్ని శతాబ్దాలు వికాసం పొందుతూ పొందుతూ ముకుందరాజునాటికి ఒక స్థిరరూపాన్ని సంపాదించుకొన్నదని నిర్ణయించవలసి వస్తున్నది. అంతకు పూర్వం ప్రచారంలోనికి వచ్చిన గ్రంథాలు ఏవి ఇంతవరకు

కనిపించ లేదు. ఏదో రూపంలో మహారాష్ట్రభాష అంతకు పూర్వమే మాట్లాడబడుతూ ఉండేది. ఆరూపాన్ని స్థిరపరచడానికి తీవ్రమైన పరిశోధన ఇంకా జరుగుతూనే ఉన్నది. మైసూరు రాజ్యంలోని శ్రావణ బెళగోళాలో గోమటేశ్వర విగ్రహం పాదాలవద్దగర "చాముండరాయే, కరవియలే" అని ఒక వాక్యం ఉన్నది. ఆ వాక్యం మహారాష్ట్రవాక్యంగా స్పష్టంగా కనపడు తున్నది. చాముండరాయుడు గంగరాజైన రాచమల్లు మంత్రి. ఈ శాసనం ౯౮౩ నాటిది. ఇది గాక ఇంకా ఇతర శాసనాలలో కూడా మరాఠీ క్రియలు కనపడుతున్నవి. ప్రతిభాషా వికాసం పొందిన కొద్దీ, దాని వ్యాకరణమూ, శబ్దసంపత్తీ, అలంకార శాస్త్ర ప్రక్రియా మొదలైనవి ప్రౌఢములు కావడంవలన సామాన్యజనానికి దూరమై పోవడం స్వాభావికమే. ఆ స్థితిలో సామాన్యజనానికి నచ్చే సులభమైన భాషను వ్యాప్తిలోనికి తీసుకొని రావడం ఆవసర మవుతుంది. సంస్కృతవ్యవహారానికి ప్రౌఢభాషా, సామాన్యజనం కొరకు సామాన్యభాషా రెండూ విజృంభిస్తవి. అందువల్లనే సంస్కృత ప్రాకృతాదిభాషలు ఏర్పడినవి. సంస్కృతంలోనుండి అనేక ప్రాకృతభాషలు బయలుదేరి, వానిలో ఒకటైన మహారాష్ట్రి అనే ప్రాకృతభాష అపభ్రంశ రూపంలో మరాఠీ అయినదని కొంతమంది పండితులు అభిప్రాయపడుతున్నారు. కాని మరాఠీభాష ఉత్పత్తిని గురించి చెప్పడం అంత తేలికగాదు. పండితులనుసైతము కలతపెడుతూవున్న అనవసరపు తగాదాలలోనికి పాఠకులను తీసుకొని పోకుండా అందరూ అంగీకరించిన మరాఠీ భాషా వికాసక్రమాన్ని మీ ముందుపెడతాను. మరాఠీ ఏ ఒకటి ప్రాకృతభాష నుండీ వెలువడ లేదు. మరాఠీలో ప్రచలితంగా ఉన్న అనేక శబ్దాలు మహారాష్ట్రప్రాకృతంనుండీ, అపభ్రంశభాషల నుండీ వచ్చినవి. నారదస్మృతిలో అనేక దేశభాషలు వర్ణింపబడిఉన్నవి. ఈ గ్రంథ నిర్మాణ కాలం నాటికి అందులో ఉదహరింపబడిన భాషలన్నీ ప్రత్యేక రూపాన్ని ధరించినవని మన మనుకోవచ్చును. ఈ గ్రంథకాలం క్రీస్తుశకం ౮ వ శతాబ్దమని అంగీకరింపబడినది. అనేక శిలాశాసనాలలోనూ, తామ్రశాసనాలలోనూ ఈ భాషా స్వరూపంతో కలిసిపోయే శబ్దాలు చాలా కనిపించినవి. ఏ వివాదం లేకుండా ఈ వాక్యం మరాఠీదేనని అంగీకరింపబడిన వాక్యం ౯౮౩ నాటిది దొరికింది. సాహిత్యరంగంలో ప్రసిద్ధిపొందిన మరాఠీ గ్రంథాలు ౧౨ వ శతాబ్దంనుండి ఎకుటాయిగా లభ్యమవుతున్నవి.

మరాఠీ సాహిత్య ప్రారంభయుగాన్ని గురించి చర్చించేటప్పుడు ఒక సంప్రదాయాన్ని వివరించడం చాలా అవసరం. అది మహానుభావసంప్రదాయం. ఈ సంప్రదాయాన్ని స్థాపించిన చక్రధరస్వామి తన సంప్రదాయాన్ని మరాఠీద్వారా ప్రచారం చేశాడు. అంతకుపూర్వం వేదాంత రహస్యాలు, ధార్మికవిషయాలు, సంస్కృతభాషలోనే ఉండేవి. వాటిని సామాన్యజనం అర్థంచేసుకోడానికి అవకాశం లేకుండా ఉండేది. ఈ పరిస్థితిని మార్చివేయడానికి చక్రధరస్వామి మరాఠీలోనే వ్రాయవలసినదనీ, మాట్లాడవలసినదనీ తన శిష్యులకు ఆదేశించారు. కాని ఈ

సంప్రదాయానుయాయులు తమ సాహిత్యాన్ని మరాఠీలోనే వ్రాసినా గుప్తలిపిలో సురక్షితం చేశారు. అందువలన ఇప్పటికి ముప్ఫయి సంవత్సరాలకు పూర్వం ఇంత ఉత్కృష్టమైన మరాఠీ సాహిత్యం గుప్త లిపిలో ఉన్నట్లు ఎవ్వరికీ తెలియనే తెలియలేదు. జ్ఞానేశ్వరి రచనాకాలం ౧౨౯౧. అంతకు ౨౦, ౨౫ సంవత్సరాలకు పూర్వమే వ్రాయబడిన మహానుభావీయ గ్రంథాలు అనేకం దొరికినవి. వాటిలో ఒకదాని పేరు లీలాచరిత్రం. రచయిత మహేంద్రభట్టు. చక్రధర స్వామి జీవితం హాస్యమయమైనది. మహానుభావ సంప్రదాయంవారు చక్రధరస్వామిని భగవదవతారంగా భావిస్తారు. అందువలన ఈ గ్రంథంలో వారి లీలలు వర్ణింపబడినవి. ఆ పుస్తకంలో నుండి కొన్ని పంక్తులను పొందుపరుస్తున్నాను.

సాత లక్ష దేశ మహారాష్ట్ర నేణిజే ఖహారోణే సుభటూ, వేదశాస్త్ర
చాతుర్యాంచీ పేఠ భక్తీ త్తమే దేవీ ఐసే మహారాష్ట్ర
రాణే సుందరూపరీ మహారాష్ట్ర భాషా నతు కూ తేహి ంసవిలే
గంగాతీయాం క్షేత్ర త్ర్యంబకా పహా పశ్చిమే త్ర్యంబక పూర్వేసాగర

ఇదే సంప్రదాయానికి సంబంధించిన ఇంకొక మహాకవి భాస్కరభట్ట బోరికర్. ఈయన రచించిన శిశుపాలవధ, శ్రీమద్భాగవతం ఏకాదశస్కంధం టీక రెండూ ఉద్గ్రంథాలు. ఈ గ్రంథాల వలన కవికి గల సంస్కృత పాండిత్యమే గాక మహారాష్ట్ర భాషకుగల శక్తి కూడా మనకు దృష్టిగోచర మవుతుంది. మహానుభావ సంప్రదాయంలో శ్రీకృష్ణుడొకడే అవతారం గనుక రచనలన్నీ శ్రీకృష్ణునికి సంబంధించి ఉన్నవి.

మహానుభావ సంప్రదాయానికి సంబంధించిన ఇంకొక మహాకవి దామోదర పండితుడు. ఈయన గొప్ప సంగీత విద్వాంసుడు. ఈయన రచించిన వత్సహరణమనే మహాగ్రంథం చౌపదీ, ఓవీ ఛందాలలో ఉన్నది. వత్సహరణ కావ్యంలో ఐదు వందలు ఓవీ ఛందాలున్నవి. కావ్యరచనదృష్టిలో విద్వాంసులు ఈ గ్రంథానికి విశేష ప్రాముఖ్యత నిచ్చారు. సాహిత్య రంగంలో వత్సహరణకావ్యం జ్ఞానేశ్వరికి సరితూగుతుందని పండితుల అభిప్రాయం. మహానుభావ సాహిత్యరంగంలో నరేంద్రుడు కూడా ఉత్తమకవి. ఈయన రచించిన రుక్మిణీ స్వయంవరం గొప్ప శృంగార కావ్యం. జ్ఞానేశ్వరి రచన జరిగిన తరువాత కూడా అనేకమంది మహానుభావ సంప్రదాయానుయాయులు కావ్య రచన చేశారు. ఆ కావ్యాలు కొన్ని చరిత్రాత్మక మైనవి. కొన్ని స్థల వర్ణనాత్మకమైనవి, కొన్ని వ్యాకరణగ్రంథాలూ, కొన్ని ఛందశ్శాస్త్ర గ్రంథాలూ వివిధరకాలుగా ఉన్నవి. సనాతనులైన వైదికధర్మానుయాయులకు తెలియకుండా ఉండుటకై ఈ సంప్రదాయ సిద్ధాంతాలను గుప్తంగా ఉంచడానికి మహానుభావ సంప్రదాయానుయాయులు తమరచనలను రహస్యమయంగా చేసి, తమ సాహిత్యం ఎవరికీ తెలియకుండా ఉండేటట్లు చేశారు. ఈ సంప్రదాయం వారు మరాఠీ భాషకు చేసిన సేవ అనుపమానమైనది. ఈనాడు మహానుభావ సంప్రదాయానికి చెందిన సాహిత్యమంతా వెలుగు లోనికి తీసుకొని రాబడుతున్నది. విశ్వవిద్యాలయాలలో ఈ గ్రంథాలు ప్రత్యేకంగా చదివించ బడుతున్నవి. ఈ సాహిత్యాన్ని వర్ణించవలెనంటే ఒక పెద్ద గ్రంథం వ్రాయడం అవసర మవుతుంది.

తెలంగాణా జానపద సాహిత్య సంపద

శ్రీ బి. రామరాజు M. A.

తెలంగాణమున ఇప్పుడిప్పుడే నాగరకము ముదురుచున్నది. ఇది బలసిన కొలది ఆంధ్ర సీమంతినీ సింధూరరేఖ సన్నగిల్లుచున్నది. జడకుండు బొండుమల్లెలు జారుచున్నవి. మట్టెలు, పిల్లెండ్లు, తోడాలచప్పుడు వినరాదు. ముక్కుపోగు మూలబడినది. బులాకి, నాను, నాగఫణి, గువ్వగుత్తులు, రాకిణులు కరిగిపోయినవి. వానికి తోడుపోయినట్లు గాత్రము, రాగతాళములను విడిచి పూర్వపుపాటలు పాడలేక క్రొత్తపాటలు నేర్చుకొనుచు కీచుగొంతుకగా మారిపోయినది. స్త్రీమూర్తి తన నిత్యకృత్యములలో తీయు కూనిరాగముల పాటలు, పండుగ పబ్బములందు వ్రతములప్పుడు భక్తితత్పరతతో చేయుదు స్తోత్రములు, వినోదములు, వేడుకలు, పెండ్లి పేరంటములందు పోటీపడి వైరాగ్యగీతములు లుప్తమగుచున్నవి. పాతవి పోయి క్రొత్తవి వచ్చుచున్నవి. క్రొత్తదానికి స్వాగతమే. కాని పాతవి పనికిరానివి కావే! దివ్యాత్మముల జారవిడచి కాకిబంగారుపూసలపై కాంక్ష పెరిగినట్లున్న దీవైపరీత్యము. పోలీసు చర్యకు పూర్వము పాలములలోతలు విచారింపబోయి, పల్లెపాటలలో తలమునకలై తిరిగివచ్చిన నేను ప్రస్తుతము క్రొత్తకారువారి ఇత్తకార్తె పాటలతో విసిగినాను. పెండ్లి పేరంటములలో ఇరుపక్షములవారి పోటీలకు నేటుగా, చాటుగా వ్రాసికొన్న నాకలముకలిమి నేడుడిగినది. అప్పుడు పాటలుపాడిన ముఖములేవేరు. నొసట వ్రేలతో దీర్చినకుంకుమ, లోకానుభవపులోతులు కప్పిపుచ్చుకొను చెంపల పసుపునిగనిగలు, చెక్కిళ్ళగంధము, నేటికి పరిశోధనార్హతను సంపాదించుకొన్న భూషణములాపాటలకు పాంగములుగా నుండెడివి. ఇప్పటా రెండును మరీచికలు. ఈ విషయమున నాకన్న ముందుగా కృషికిపూనుకొన్న పెద్దలు ధన్యులు. వారి వారి నిధులను చూచెడి భాగ్యము నాకు కలిగినది. నేదునూరి గంగాధరంగారి వద్ద వెలలేని రత్నములున్నవి. ఇప్పటికే సర్కారు ప్రాంతములందా పాటలమూట లెండిపోయినట్లున్నవి. కొంతవరకు తెలంగాణమున, రాయలసీమలో నింకను సేకరణకు పూనుకొన్నవారికి ఆశాభంగము కలుగదు. నెరసినతలలు, ముడతలుపడిన దేహములున్నచోట వెదకవచ్చును. ఆ పండుటాకులు రాలిపోయిన తరువాత ఇచ్చట కూడ నాకొటకము సంభవించును. దీపముండగనే ఇల్లు చక్కదిద్దుకొనుట తెలివిగలవారి లక్షణము. తెలంగాణమున పలుమండలముల పాటలు ఇంకిపోవనున్న ఈ సెలయేరులనుండి నేను సంగ్రహించిన పయస్సు అల్పమే. ఇది ఒంటిమానిసి చేయలేనిపని. సారస్వత సంస్థలు, ప్రభుత్వము, సాహితీపిపాసువులందరును చేతులు కలుపవలసిన కార్యము.

ఔత్తరాహులు, వారిసంస్థలు జానపదసాహిత్యము నుద్ధరించుకొన్నారు. వ్రజ, భోజపురీ, బెంగాలీ, హిందీ, గుజరాతీ, మహారాష్ట్ర, బుందేల్‌ఖండ్ భాషలందు పరిశోధనలు

పూర్తియైనవి. "Folk culture series" పేరుతో ముద్రితములైన వారి పుస్తకములు మనకు గుణపాఠము నేర్పగలవు. దేవేంద్రసత్యార్థిగారు చేసిన కృషి యీవద్భారతమునకు సుపరిచితము. గోవర్ మున్నగుపండితులు కన్నడ, తమిళ, మలయాళ, జానపదసాహిత్యమును సేకరించినపుడే ఆసేకరణలో తెలుగువారి కన్యాయము జరిగినదని క్రీ. శ. ౧౮౭౪ ప్రాంతమున బోయల్ పండితుడు హెచ్చరించినాడు. తొలుదొల్త సేవాభావముతో కృషిచేసి తెనుగుపాటల కొన్నింటి నుద్ధరించిన ప్రొఫెసర్ సాంబమూర్తిగారు ౧౯౩౭ సంవత్సరమున లండనులో ఈ పాటల నుద్ధరించుటకై చక్కని సూచనలు కావించియుండిరి. కాని గొంగడి వేసిన చోటునుండి కదలలేదు. వెనుకటి భారతి, ఢంకా, రెడ్డిరాణి, గృహలక్ష్మి పత్రికలు కొన్ని పాటలను ప్రకటించినవి. ఇటీవల 'ఆంధ్ర ప్రభ' కూడ ఇట్టి సేవ చేయుచున్నది. సేకరణ కర్తలకింకను సరియైన ప్రోత్సాహము లేదు. శేషమ్మవారు బాల, గృహలక్ష్మి మున్నగు పత్రికలలో ప్రకటించిన వ్యాసములు, శ్రీ పాదవారు భారతి, కిన్నెరలలో ప్రకటించిన వ్యాసములు సహృదయాభిమానమును చూరగొన్నవి. బహుమతినందుకొన్న హరి ఆదిశేషుగారిగ్రంథము ప్రకటితమైననాడు మనకు కొంతకు కొంత తృప్తియైన కలుగును. గంగాధరంగారి నిధులను త్రవ్వి తండములు పోయనవచ్చును. రాయలసీమలో తూమాటి దోణప్పగారు కొంత సాహిత్యమును ధనప్రపరచినారు. నేను సేకరించిన పాటలు కొన్ని సంపుటములుగా వేయవలయునని నాకు ఆకాంక్ష యున్నది. ప్రస్తుతమది యసాధ్యము. పత్రికాముఖమున అనుకొన్నంత సుందరముగా ప్రకటించుటకు వీలు కాదు. చెప్పదలచుకొన్న విషయమును కుదించవచ్చును గాని పాటల కన్యాయము జరిగిన బాగుండదు. ప్రకటింపక దాచిపెట్టినచో గంగాధరంగారి పాటలకు (గోదావరి వరదల వలన) పట్టిన దుర్గతి పట్టునను భయము పీడించుచున్నది. కొన్నింటినైన సహృదయులగు తెలుగు వారి కందింప నుద్దేశించినాను.

ఆంధ్ర దేశమున లేనట్టిది, తెలంగాణమునందు విశేష ప్రచారము నందున్నది బ్రతుకమ్మ పండుగు. లక్ష్మి పార్వతుల పూజనము రూపుధరించి యుండునని నా యూహ. అశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి మహర్నవమి వరకు తొమ్మిది దినము లీపండుగ జరుగును. ఇంతకు పూర్వము తొమ్మిది దినము లీపండుగ జరుగును. ఇంతకు పూర్వము తొమ్మిది దినములు బొడ్డెమ్మ పండుగ జరుగును. ఇది మహాలయ అమావాస్యతో పూర్తి యగును. బొడ్డెమ్మ పిల్లల కారాధ్యదైవతము. ఇందులో పెద్దలంతగా పాల్గొనరు. పుట్టమన్నుతో నొక పీట మీద ఐదంతరువుల బొడ్డెమ్మను భాద్రపద బహుళ పంచమినాడు నిర్మింతురు. దానిపై నొక కలశముంచెదరు. కలశముపై నొక కణముంచి పసుపుగౌరమ్మను నిల్పి పసుపు కుంకుమలిడి రుద్రాక్షి, గోరంట, బీర పువ్వులతో నలంకరింతురు. ఇది ప్రతియింటిలో చేయవలసిన యవసరము లేదు. పల్లెటూరియందు వాడకొక కుటుంబము వారైనను ఇటులచేయుదురు. సాయంకాలమున

ఇంటిముందు అలికి ముగ్గులుదీర్చి బొడ్డెమ్మ నచ్చట నిలుపగనే ఆవాడలోనుండు ఆడపిల్లలంద రచ్చట చేరుదురు. పెద్దలీ వినోదము చూతురు. చూడవచ్చిన పెద్దలలో నొక స్త్రీ పాటలు చెప్పుచుండగా పిల్లలు చేతులుతట్టుచు బొడ్డెమ్మచుట్టు తిరుగుచు పాడెదరు. సాధారణముగా బతుకమ్మ పండుగలప్పుడు పాడెడు పాటలనుగూడ ఈ సమయమున గానము చేయుదురు. చీకటిపడుటతోడనే "ఫలహారము" పంచిపెట్టి బొడ్డెమ్మను దాచిపెట్టెదరు. ఆ తరుణమున పాడెడునట్టి పాట ఉదాహరణమున కొకటి.

మాలుమత్తి మేడమీద చందమామ		—	వెండియ్యా వేనగరలు చందమామ	
వెండియ్యా వేనగరలకు	,,	—	ఇత్తడియ్యా చేరెలు	,,
ఇత్తడియ్యా చేరెలకు	,,	—	రాగియ్యా కడుపలు	,,
రాగియ్యా కడుపలకు	,,	—	ముత్యాల ముగ్గులు	,,
ముత్యాల ముగ్గులకు	,,	—	వజ్రాల వాకిండ్లు	,,
వజ్రాల వాకిండ్లకు	,,	—	పగడాల పందిళ్ళు	,,
పగడాల పందిళ్ళకు	,,	—	మంచినీళ్ళ బావి పుట్టె	,,
మంచినీళ్ళ బావి పక్కన	,,	—	మంచి మల్లె చెట్టు పుట్టె	,,
కోసేవారెవరు లేక	,,	—	కొండెత్తు పెరిగి పాయె	,,

ఈ పాట వ్యంగ్య ప్రధానమని నా యూహ. ఇందులో మొదట వచ్చిన వేనగరలు వెనుగట్లు ఎనుగట్లు కావచ్చు. ఈ పాటలు పాడెడువారు కన్యకలని తొలుతనే మనవి చేసితిని. ఇందులోని మంచిమల్లెతీగె అవివాహితయైన కన్య కావచ్చు. కోసే వారెవరు లేక కొండెత్తు పెరిగిపోయినదట. ఎంత చక్కని భావన. ఈ జానపదకవి యెవరో! తొమ్మిదవనాడు బొడ్డెమ్మనర్చించి కలశములో నాడపిల్లలు ప్రతిదినము తెచ్చిపోసెడు బియ్యముతో పరమాన్నమువండి పంచిపెట్టి ఒక బావి దరిజేరి:

"బొడ్డెమ్మ బొడ్డెమ్మ బిడ్డ నాందారె
బావిల సద్దివారికి నారెడ్డినమ్మ
చెట్ల బిడ్డనారికి చేరిస్తిరమ్మా
కంట్ల బిడ్డనారికి కోరిస్తిరమ్మా
నిదురపో బొడ్డెమ్మ — నిదురపోవమ్మ
నిదురకూ కాలేండ్లు నీకు వస్తేరెండ్లు
నిన్నుగన్న తల్లికి — నిండనూరేండ్లు"

అని పాడుకొనుచు బొడ్డెమ్మను నీళ్ళలో జారవిడిచెదరు.

బొడ్డెమ్మ తరువాత బతుకమ్మ పండుగ. శారదలక్ష్మితో వచ్చి పల్లెటూళ్ళను ప్రఫుల్లము చేయు నీ పండుగ కిదియేసాటి. వెనుక లేక దుసేరు తీగెలలో నవ్విన సిబ్బిలో గుమ్మడి పూవులు

పరచి దానిపై తంగేడు, పైడితంగేడు, గునుగు, నువ్వు, రుద్రాక్షకళ్ళు, గట్టుగోరిమిడి, కాకర, బీర, గన్నేరు, పొన్నపువ్వులతో బ్రతుకమ్మను పేర్చి దానిపై గౌరమ్మను నిల్పెదరు. పసుపు కుంకుమలతో అర్చనచేసి పగలే బ్రతుకమ్మలను నోముజ్జలో పీటపై పెట్టియుంచెదరు. సాయం కాలము నాలుగు గంటలవరకు పిల్లలు పెద్దలు తమకున్న విలువగల వస్త్రములు భూషణములు ధరించి బ్రతుకమ్మలను తలకొకటి చేతులలో పట్టుకొని ఊరిబయట చెరువుదరినో, కాలువకడనో, గుడిలోనో గుమిగూడి బ్రతుకమ్మల మధ్యననిలిపి చుట్టు తిరుగుచు చేతులు తట్టుచు పాటలు పాడెదరు. ఆ గ్రామలక్ష్మిని చూచుటకు మగవారుకూడ వచ్చి దూరమున కూర్చుండెదరు. మగపిల్లలు కట్టెకొట్టములలో కాగితము, పాపడకాయల "బాయిలు" నింపి ఆట పాటలందు నిమగ్నులైన స్త్రీలపై ప్రయోగింతురు. వయసులోనున్న కలకంఠి యొకర్తు గొంతెత్తి పాటచెప్పుట ప్రారంభించును. తక్కిన వారందరూ మొదలుగమింతురు. విశాలమైన ప్రదేశమున ఇట్టిబంతులు నాలుగైదు కట్టి ఎవరికి వచ్చిన పాటలు వారు పాడెదరు. ఈ పాటలందు లక్ష్మి పార్వతుల స్తోత్రములేకాక పౌరాణిక గాథలెన్నియో కలవు. సీత, అనసూయ. చంద్రమతి. శశిరేఖ, సత్యభామ, సావిత్రి— కన్యకాపరమేశ్వరి, మున్నగువారిని గురించి పాడెదరు. ఈ పాటలుకొన్ని అచ్చైనవి. ఒక చందమామ పాటలో బ్రతుకమ్మ పుట్టు పూర్వోత్తరములు వర్ణింపబడినవి. ఈ పాటను రచించిన కవి ఓరుగల్లు సమీపముననున్న మొగిలిచెర్ల గ్రామస్థుడు. సుమారు రెండు వందల సంవత్సరముల క్రిందటున్న పాటుపు.

శ్రీలక్ష్మిదేవియు చందమామ —	సృష్టి బ్రతుకమయ్యె చందమామ
పుట్టినా రీతి జెప్పె ,,	భట్టు నరసింహకవి ,,
ధర చోళ దేశమున ,,	ధర్మాంగుడను రాజు ,,
ఆరాజు భార్యయు ,,	అతిసత్యవతి యందురు ,,
నూరునోములు నోమి ,,	నూరు మందిని గాంచె ,,
వారు శూరులయ్యు ,,	వైరులచె హతమైరి ,,
తల్లి దండ్రులపుడు ,,	తరగని శోకమున ,,
ధనరాజ్యముల బాసి ,,	దాయాదులను బాసి ,,
వనితతో ఆరాజు ,,	వనమందు నివసించె ,,
కలికిలక్ష్మిని గూర్చి ,,	ఘనతపంబొనరించె ,,
ప్రత్యక్షమై లక్ష్మి ,,	పలికె వరమడుగుమని ,,
వినుతించు చేయుచూ ,,	వెలది తనగర్భమున ,,
పుట్టుమని వేడగా ,,	పూబోణి మదిమెచ్చి ,,

సత్యవతి గర్భమున	,,	జన్మించె శ్రీలక్ష్మి	,,
అంతలో మునులునూ	,,	అకాడికి వచ్చిరీ	,,
కపిల గాలవులునూ	,,	కశ్యప ఆంగిరసులు	,,
అత్రి వసిష్ఠులూ	,,	ఆకన్నియను జూచి	,,
బ్రతుకుగనె ఈ తల్లి చందమామ		బ్రతుకమ్మ యనిరంత చందమామ	
పిలుతురదివర నుండి	,,	ప్రియముగా తలిదండ్రి	,,
బ్రతుకమ్మ యను పేరు	,,	ప్రజలంత అందరూ	,,
తాను ధన్యుడంచు	,,	తన కీర్తితో రాజు	,,
నిజ పట్టణము కేగి	,,	నేల పాలించంగ	,,
శ్రీ మహావిష్ణుండు	,,	చక్రాంకుడను పేర	,,
రాజువేషంబున	,,	రాజు ఇంటికి వచ్చి	,,
ఇల్లింట మనిషుండె	,,	ఆతివ బ్రతుకమ్మను	,,
పెండ్లాడి కొడుకులా	,,	పెక్కుర మందిని గాంచె	,,
ఆరువేల మంది	,,	అతి సుందరాంగులు	,,
ధర్మాంగుడను రాజు	,,	తన భార్య సత్యవతి	,,
సరిలేని సిరులతో	,,	సంతోష మొందిరీ	,,
జగతిపై బ్రతుకమ్మ	,,	శాశ్వతంబుగ వెలసె	,,

చోళ దేశమును పాలించిన ఈ ధర్మాంగుడనురాజు ఎప్పటి వాడో! పామును గన్న ధర్మాంగదరాజు కొమరుని పాము పాటలో నున్నది. పై చోళదేశపు కథ ఆంధ్ర దేశమునకు, అందునా తెలంగాణమునకెట్లు వచ్చినదో! శ్రీలక్ష్మి సమారాధన మొనర్చు తెలుగు స్త్రీల గొంతులు కలిసి ఈ పాటను పాడెడి వేళ ప్రతి గ్రామము పులకరించు ననిపించును. ఈ సందర్భముననే గానము చేయబడు మరియొక పాట.

"శ్రీ లక్ష్మి నీ మహిమలూ,—గౌరమ్మ—చిత్రమై తోచునమ్మా, భారతీ సతివయ్యు బ్రహ్మకిల్లాలివై, పార్వతీదేవివై పరమేశురాణివై, పరగ శ్రీ లక్ష్మివయ్యూ—గౌరమ్మ—భార్యవైతివి హరికి|| ముక్కోటి దేవతలు, చక్కనీ కాంతలు, ఎక్కువగ నిను గొల్చి, పెక్కు నోములు నోమి, ఎక్కువా వారైరిగా గౌరమ్మ ఇహలోకముల యందునా ||" అని గౌరీదేవిని స్తోత్రము చేసి ఆమెను జానపదకవి ఎంత చక్కగా వర్ణించుచున్నాడో పరిశీలింపుడు.

"గొప్పయగు నీ ముద్దు కొప్పునందరి నీలములు. గప్పు చీకటి జగతి, గప్పు కొప్పున బిళ్ళ, చెప్పతరమూ గానిదీ—గౌరమ్మ—చంద్రరేఖా పాపటికీ.|| నిగ నిగా యనెడునీ, నగుమోము

జూచితే, జగతి పున్నమనాటి, చంద్రుణ్ణి ఓడించు, సొగసైన నీ తిలకమూ—గౌరమ్మ—చూచితే ఆనందమూ॥ నల్లనిరిబియ్యమో, మల్లెమొగ్గలో లేక, తెల్లని [illegible]లో, ముల్లోకములు యేలు, తల్లినీ దంతంబులూ—గౌరమ్మ—దాళిమ్మ బీజంబులూ ॥ అదనుగా ఇది టీకు, బొదలు నుదరంబుపై, యొవజమ్మువలిపె, పయ్యెదలోన నూగారు, కదలనీ నల్లత్రాచా—గౌరమ్మ—సొననాభి పొన్నపువ్వా"॥—॥

"బాలలూ, వృద్ధులూ ప్రౌఢాంగనలు కన్నె ప్రాయంపు కాంతలూ పరగ ఆశ్వీజశుద్ధ, పాడ్యమి మొదలుకొని—గౌరమ్మ—భక్తి నీయందు నిల్పి ॥—॥ తొమ్మిదీ దినములు, నెమ్మనంబునబొంగి అమ్మలకలూలు గూడి, ఆస్తితో తమరున్న, సొమ్ములూ ధరియించుకొ—గౌరమ్మ—శోభనంబన పాడుదురూ ॥—॥ బంగారు పువ్వులూ బతుకమ్మయని పేర్చి, మంగళంబని నిన్ను మధ్యనా నిలిపెదము, రంగురంగుల పువ్వులా—గౌరమ్మ—రాశిగా నర్తింతుమూ ॥—॥ కట్ల పుష్పంబులూ, కాకరా పువ్వులూ, కలగోటు పువ్వులూ, గన్నేరు పువ్వులూ, పొట్లపువ్వులు జల్లుతూ—గౌరమ్మ—సొగసు పువ్వులు నింపుమా ॥—॥ పారిజాతంబులూ, పైడి బంగారుపూలు, గోరంటపొన్నలు, కురువిందమల్లెలు, తీరుతీరు ద్రాక్షపూలూ—గౌరమ్మ— ఏగైనముడమాయలూ॥—॥ పాలపూగడ లట్లు, సొనకంబులు జున్ను, పోలీలు మరిమసుగు, పువ్వులూ శేమియాల్ మేలు శకర గరిజెలూ —గౌరమ్మ— మెప్పుగా నర్పింతుమూ॥—॥ గంగ నర్మద యమున, కావేరి సరయూ, తుంగభద్రాది ముఖ్యంబు నదీనదముల, పొంగి వేడుక మీరగా—గౌరమ్మ— పురుషులూ స్త్రీలుగూడి॥—॥ కోరి ఉత్సాహంగా, కోరిపూజింతుము. [illegible] సుందరమైన. సౌభాగ్యముల నిచ్చి, కారుణ్యమున నెలుమీ —గౌరమ్మ— కల్యాణము [illegible]॥—॥" అనిపాడు [illegible].

ఆ తరువాత వారు వారు తెచ్చిన చల్దులు లేక ఫలహారములు వాయనము లందించు కొందురు. మొదటి దినమున బాలలు తులసీదళములు వాయనము లందుకొందురు. తొమ్మిదవ నాటి బతుకమ్మ పండుగునకు "సద్దుల బతుకమ్మ" యనిపేరు. ఆనాడు పెసరు, గోధుమ, బియ్యము, కొబ్బరి, నువ్వులు ఈ ఐదు విధముల సద్దులు తీసికొనిపోయి వాయనము లందుకొందురు. వాయనము లిచ్చుకొనునప్పుడు ఇంతకు పూర్వము జగడమాడుకొని మాటలాడుకొనని వారుకూడ ఆనాడు పూర్వవైరములు మరచి స్నేహ సూత్రముల కట్టుకొందురు. ఎంత మంగళ ప్రదము లీసన్నివేశములు! వాయనములైన పిమ్మట బతుకమ్మలను నీళ్ళలో వాలాడింతురు. అరవనాడు అర్రెమందురు. బతుకమ్మనాడుకొనరు. కారణ మేమిటో తెలియదు.

ప్రజ లిప్పుడు కొన్నిచోట్ల బతుకమ్మ నాడుకొనుటలేదు. కొత్త చదువులు చదువుకొన్న స్త్రీల కిది మోటైనది. పల్లెలలో పూర్వపు పాటలుపోయి! రాజకీయవర్గముల ప్రచారములు పాటలుగా వచ్చుచున్నవి. కాల ప్రభావము.

అగ్నిపర్వతం

" అనురేంద్ర "

" ఒరేయ్ పిచ్చికుక్క, పిచ్చికుక్క ! చూస్తారేం ? చావగొట్టండి. చంపండి ! " అని వడ్డివారంతా ఒక్కసారిగా కాకిగోల మొదలెట్టారు. అంతా తలోక దుడ్డుకర్ర చేత పుచ్చుకుని కుక్కవెంట పరిగెత్తుతున్నారు.

ఈ కాకిగోల విని కులంపెద్ద సత్తిగాడు గుడిసె రేకుతలుపు తీసుకుని బైటికి వచ్చి నిలబడ్డాడు. వాడికి కాళ్లూ చేతులూ ఆడటం లేదు. ముచ్చెమటలు పోస్సినై. " ఒరేయ్, చంపబోకండిరా, ఆగండి, ఆగండి " అని ఒక పెద్ద కేక వేశాడు. ఎవరూ వినిపించుకోలేదు. ఒకరిని మించిన ఆవేశంతో ఒకరు కుక్కవెంబడి పడి తరుముతున్నారు. ప్రాణాలు దక్కించుకోటం కోసం కుక్క గుండెలు పగిలేట్లు పరుగు తీస్తోంది. నోటి వెంట నురుగులు కక్కుతుంది.

" చూస్తావేంరా సత్తిగా, బరిసె పుచ్చుకురా, ఒక్క పోటుకి చస్తుంది. అదుగో నురుగు ఏవజాన కక్కుతోందో చూడు రారా " అని అంకాలు కేక పెట్టాడు.

" వొద్దురా నా మాట వినండి ! ఉత్త పుణ్యానికి దాని ప్రాణం ఎందుకు తీస్తారు? ఆగండి. అది పిచ్చికుక్క అవునో కాదో చూడండిరా " అంటూ సత్తిగాడు కూడా పరుగు తీశాడు.

" ఒరేయ్ నీకేం పిచ్చా? అది పిచ్చికుక్క కాకపోతే కోడిపెట్టల పీక ఎందుకు కొరుకుతుందిరా ? " అంటూ పోలయ్య దుడ్డుకర్రతో కుక్క నడుం మీద ఒక్క చరుపు చరిచాడు. అప్పటికే పరిగెత్తి అలిసిపోయిన కుక్క ఈ దెబ్బకి నేల కరుచుకుని కళ్లు తేలవేసింది. పిచ్చెక్కిన వాళ్లలాగా తలోకళ్లూ తలోక దెబ్బా కొట్టారు. కుక్క నాలుక వేళ్లాడేసింది. ముక్కుల్లోంచి నెత్తురు కాలవలు కడుతున్నది. ఘనకార్యం చేసి గొప్ప విజయం సాధించిన యోధుల్లాగా వడ్డివాళ్లంతా కోలాహలం చేశారు.

ఇంతలో రోడ్డుపక్కన ఆగిన లారీ మోత వినబడింది. హారను మోత వినగానే అంతా గబగబా గుడిసెల్లోకి పోయి పలుగులూ పారలూ పల్లికలూ పుచ్చుకుని గబగబా లారీలోకి జొరబడ్డారు. ఖాళీ లారీలో కూలీలంతా ఎక్కి వెళ్ళి కంకర తవ్వి లారీ నిండా పోసి లారీలోనే గుడిసెలకి తిరిగివస్తారు. అందర్నీ ఎక్కించుకుని లారీ వెళ్ళిపోయింది.

చచ్చిపోయిన కుక్క మాత్రం అక్కడే పడివుంది. పక్కనే నిలబడ్డ సత్తిగాడు అక్కడే బొమ్మలాగా నిలుచుండిపోయాడు. వాడికి తెలియకుండానే కళ్ళు తడిసినయ్. ఎన్నో గొఱ్ఱెల్ని, పందుల్ని అవలీలగా చంపి ఆరగించిన వాడి కఠినగుండె కూడా ఆ కుక్కని చూడగానే కరిగి పోయింది. చుట్టూ మడుగు కట్టిన నెత్తురులో తేలుతున్న ఆ కుక్కని చూసేసరికి వాడిగుండె కరిగి పోయింది. కళ్ళు తిరిగిపోతున్నయ్. కాళ్ళు వణికిపోతున్నయ్. ఇవాళ తను పెళ్ళిచేసుకోలేదు. కాని ఎందుకో చెప్పలేని బాధతో గుండె మండి పోతోంది. ఎంత సేపటికీ అక్కణ్ణించి కదలలేకపోయాడు. అంతా లారీ ఎక్కి వెళ్ళిపోయారు. వాడు మాత్రం తవ్వుపనికి పోడు. పందుల్ని బాగా మేపటం, కొన్నాళ్ళకి వాటిని లాభానికి అమ్ముకోవటం వాడి వృత్తి. బస్తీలో ఉప్పూ, మెరపకాయీ, చింతపండూ తక్కువ ధరలకి కొని పల్లెటూళ్ళకెళ్ళి ఎక్కువ ధరలకు అమ్ముకుని లాభం తీస్తాడు. అందుకే అంతా వెళ్ళిపోయినా అక్కడే నిలుచుండిపోయాడు. ఆ కుక్క కేసి చూస్తుంటే వాడికి గడిచిన జీవితం గుర్తుకొచ్చింది. మంచి వయసు మీద వున్నప్పుడు తనూ ఒక కుక్కని బరిసెపెట్టి పొడిచి చంపేశాడు. అది కూడా పిచ్చి కుక్క అనే అనుమానంతోనే, చంపేశాడు. కాని వాడి తల్లి ఈ మాట విని వలవలా ఏడ్చింది "కుక్కని సంపుతారంట్రా? బంగారం కుక్కని చేయించి దానం ఇచ్చినా ఆ పాపంపోదంట" అని మొత్తుకుంది. ఆ మాటలు వాడు అప్పుడు మనసుకి పట్టించుకోలేదు. కాని సరిగా ఆ మర్నాడే అర్ధరాత్రిపూట వాడి పెళ్ళాం ఎవరికీ చెప్పకుండా గుడిసె మీద దెబ్బతీసి పారిపోయింది. పోయేది ఊరికేపోక సత్తిగాడు వ్యాపారంలో కూడ బెట్టిన అయిదువందల వెండి రూపాయిలమూటా చంకన పెట్టుకుని ఉడాయించింది. ఈ దెబ్బ సత్తి-గాడికి జన్మకి మరుపురానంత ఘాటుగా తాకింది. అప్పటి నించీ వాడి గుండెల్లో పిరికితనం, పాపభీతీ అంకురించినై. అది తనకి కుక్కని చంపినందుకు దేవుడు వేసిన శిక్ష అని వాడికి బాగా నమ్మకం కుదిరింది. అందుకే కుక్కని చంపద్దని

గూడెంవాళ్లందరికీ అంతగా నచ్చచెప్పాడు. ఎవరి పాపాన వాళ్లే పోతారు అను-కుంటూ [illegible] గోడ్డు [illegible] జొన్న చేలోకి ఈడ్చిపారేశాడు.

అయినా మనసెప్పుడూ కుదుట పడలేదు. ఏవేవో ఆలోచనలు తలలో పరుగెత్తు-తున్నాయి. "ఏందయ్యా [illegible] [illegible] సూత్తున్నావు సొద్దెం. నా సల్ల జీవాలకి కుదితి పడుద్దువు కాని" అని [illegible]గొంతుతో గురివి కేక వెట్టే సరికి ఉలిక్కిపడి గుడిసెకేసి నడిచాడు.

"నాకొచ్చావ్, [illegible]" అని గురివికేక వెట్టే సరికి పందులన్నీ గబగబా తోసుకుంటూ దగ్గిరికి వచ్చినయ్. [illegible] సత్తిగాడి [illegible] [illegible] పంది [illegible] బాగా తయారయింది. [illegible] [illegible] [illegible]. "[illegible] ఏది?" అంది గురివి. [illegible] సత్తిగాడు [illegible] పుచ్చుకుని [illegible] వెళ్లే సరికి జొన్న చేను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వాడి [illegible] [illegible] సత్తిగాడు [illegible] చేసేశాడే. [illegible] మనసు [illegible] [illegible] తనచేను [illegible] [illegible] [illegible]. గుడిసె [illegible] వెళ్లే సరికి గురివి చేతులో [illegible] [illegible] చూస్తూ "[illegible] కాడ [illegible] [illegible]" [illegible] [illegible] [illegible]. "నేతేస్తాలే, నువ్వు సల్లజీవాలని [illegible]" అని భార్యచేతులోంచి [illegible] తను తీసుకుని [illegible] తనే [illegible]. [illegible] వంక పెట్టుకుని గురివి [illegible] దగ్గిర కూచుని ఎంత సేపటికి గుడిసెకి రాడు. ప్రతివాళ్లతోనూ ఎకసక్కె-లాడుతూ [illegible] నవ్వుతూ [illegible] తేలుతూ వుంటుంది గురివి. ఇది చూస్తే సత్తిగాడికి [illegible]గా ఉంటుంది. [illegible] వయసు ముదిరినాక గురివిని పెళ్లిచేసు-కున్నాడు. ఎదురు కట్నం ఇవ్వటమేకాక ఎన్నో వెండి నగలు కూడా పెట్టాడు. గురివి మంచి వయసు మీద వుంది. కూసం విడిచిన కోడె తాచులాగా మిసమిసలాడు-తుంది. ఆ గూడెంలోకల్లా చక్కనిదని పేరు మోసింది. కాని ఏంలాభం? పెళ్లి అయిన మర్నాటి నించీ సత్తిగాడి గుండెల్లో ఏదో దుడుకు. ఇది కూడా మొదటి పెళ్లాంలాగే చేస్తుందేమోననే అనుమానం పట్టిపీడిస్తోంది. గురివి ఎవరితోనైనా మాట్లాడినా, ఎవరికేసైనా చూసినా, ఎందుకైనా నవ్వినా సత్తి-గాడు వెయ్యికళ్లతో కనిపెట్టి వెయ్యి చెవులతో వింటూవుంటాడు. బేరం కోసం కావడి వేసుకుని ఎంతదూరపు పల్లెటూరు వెళ్లినా సరే చీకటి పడేసరికి గుడిసెకి

చేరుకుంటాడు. ఒక్క పూట ఆలస్యం అయితే ముళ్ల మీదున్నట్లు వుంటుంది. మనసంతా ఇంటిమీదే. మొదటి పెళ్లాం చేసిన మోసం ఎన్నటికి మరుపు రాదు. తనకీ రెండో పెళ్లానికీ వయసులో పాతికేళ్ల తేడా వున్నదన్న సంగతి కూడా సత్తిగాడి మనసుని సీడలాగా వెన్నంటుతూ వుంటుంది. అందుకే గౌరివి కొట్టుకి వెళ్ళటం వాడికి సుతరామూ గిట్టదు. కాని వాడు దాన్ని ఎంత కట్టుదిట్టం లో అట్టిపెట్టినా సందు చూసుకుని ఎక్కడికో తూనీగలాగా, దూసుకు పోతూనే వుంటుంది. సంసారం తనది కానట్లు తామరాకుమీది నీటిబొట్టు లాగా, నేలమీద పాదరసంలాగా గౌరివి పొరుగు గుడిసెలలో తిరుగుతూ వుంటుంది. పండుగలు ఇతరుల పైరుచేలలో చొరబడినా చూస్తూ వూరుకుంటుంది. పోనీ తట్ట నెత్తిన పెట్టుకొని తోటివాళ్లలాగా తవ్వుపనికి వెళ్లమంటే ఎక్కడలేని సుకుమారం వెళ్లబోస్తుంది. అది కష్టపడడంకూడ సత్తిగాడికి గిట్టదు. గౌరివి ఎంత జోరుగా తిరిగినా తనే సిరికిగా సర్దుకు పోతాడు.

తను ఎంతపసికట్టినా లాభం లేకుండా వుంది. గౌరికి ఆయనమీద మనసే వున్నట్టు అనిపించదు. తనమందుండే గూడెంలోని వయసుకుర్రాళ్లతో పరాచకా లాడుతూ, పేలుతూ వుంటుంది. ఇదితలచుకుంటే సత్తిగాడిగుండె రగిలిపోతుంది. గట్టిగా బుద్ధిచెబితే మొదటికి మోసం వస్తుందేమోనని భయం. నిజానికి గౌరివి వాడి మెడకొక గుదిబండగా తయారయింది. వాడు దానివల్ల పడుతున్న ఆందోళనతోనూ, బాధతోనూ వాడుఅనుభవించే సుఖాల్ని పోల్చటానికే వీలు లేదు. గౌరివి సత్తిగాడి మనస్శాంతికి నిప్పుకొరివి!

సీసానిండా సూనెపోయించుకుని గుడిసెకి చేరుకునే సరికి సత్తిగాడికి గౌరివి కనిపించలేదు. ఇందాకకొట్టుకు వెళ్లాలని కళ్లకి కాటుక పెట్టుకుని, జడలో బంతిపూలుపెట్టుకుని ముస్తాబుచేసుకుంది. ఇప్పుడు చీకటి పడు-తుంటే ఎక్కడికి వెళ్లిందో? బుడ్డిలో చమురు పోసి దీపంముట్టించాడు. ఇంతసేపూ పెత్తనాలకి వెళ్లిన గౌరివి తిరిగివచ్చి పొయ్యిమీద కుండ పడేసింది. తుకతుక వుడికే ఎసరులాగా సత్తిగాడి మనస్సు అట్టుడికిపోతోంది. దీనికి బుద్ధి చెప్పటం ఎలాగు? అనే చింత వాణ్ణి ఒకటేవరసన పీడిస్తోంది. ఏమీ తోచక గూడులో దూరిన పందులకేసి చూస్తూ కూచుండిపోయాడు.

పొయ్యిమీద కుండఎక్కించి గౌరివి మళ్లీ ఎక్కడికో బయలుదేరింది. గుడిసెదారికి అడ్డంగా నిలబడి చింతనిప్పులాగావున్నకళ్లతో "చంపేస్తా.

ఇల్లొదిలిత్తే '' అని గర్జించాడు. సింహాం అదుపుచిన్న లేడిలాగా గురివి బిత్తర పోయి బెదురుచూపుల్తో పొయ్యిదగ్గరకి పోయికూచుంది.

అన్నం తిని ఆపళంగానే ముసుగు తన్ని సత్తిగాడు పడుకున్నాడు. నిద్ర పోవటంలో వాడు కుంభకర్ణుడికితమ్ముడు. నిమిషంలో గురకకొట్టటం మొదలు పెట్టాడు.

నిద్రరాక గురివి ఎంతోసేపు కూచుని చివరికి మెల్లిగా లేచి గుడిసె బైటికి వచ్చింది. పులకరించే పిలిగాలి, జలదరించే వెన్నెల. గుడిసె చాటున నక్కా అంకాలుగాడు కూచున్నాడు.

ఎప్పుడూ లేనిది కలతనిద్రలో సత్తిగాడికి మెలకువ వొచ్చింది. గుడ్డిదీపప్పు వెలుతురులో గుడిసె మూలమూలలా గాలించాడు. గురివి కనిపించలేదు. దుడ్డు కర్ర తీసుకుని గుడిసె బైటికి వచ్చాడు. గుసగుసలు వినిపించినయ్. ''గురివీ'' అని కేక వేశాడు. క్షణంలో గురివి వచ్చి గుడిసెలో పిల్లిలాగా దూరింది. ఎవరో మనిషి పారిపోతున్నట్టు సత్తిగాడికి కనిపించింది. ఆవేశంతో గుడ్లనీరు కక్కి పోయాడు. గబగబా గుడిసెలోకి పరిగెత్తి గురివి కొప్పుపట్టుకుని ఈడ్చి ''ఎక్కడికి వెళ్ళావో చెప్పు'' అని అరిచాడు. బదులు చెప్పకుండా గురివి శోకాలు మొదలు పెట్టింది. ఆ పారిపోయిన మనిషి అందితే చంపేసేవాణ్ణనీ, వాడి పేగులు మెళ్ళో వంపవేసుకుంటాననీ, వాడి మాంసం తింటాననీ గణంపూనిన గణాచారిలాగా సత్తిగాడు చిందులుతొక్కాడు. గురివి వొంటి మీద కర్ర విరిగిపోయింది. ఈ కేకలు విని గూడెంవాళ్ళంతా మూగుతున్నారని కనిపెట్టి గురివి ''దొంగలు, కొంపంతా దోచుకున్నారు'' అని తెలివిగా శోకాలు మొదలు పెట్టింది.

గూడెం అంతా గుమికూడి ఎవరికి తోచినమాట వాళ్ళు విసిరి ఎవరి గుడిసెలకి వాళ్ళు సర్దుకున్నారు. ఏమీ ఎరగనిదానిలాగే గురివి గుర్రుకొట్టుతూ నిద్రపోయింది. కాని సత్తిగాడు సలసల కాగిపోయాడు. దీనికి తగిన శాస్తి చెయ్యాలి. దీనికి మంచిబుద్ధి చెప్పాలి. అని తీవ్రంగా ఆలోచించటం మొదలు పెట్టాడు. ఆ క్షణంలో వాడికి గురివి మీద కోపంతో పాటు విరక్తి కూడా కలిగింది. తను అందలం ఎక్కించినా దానికి తనమీద మనసులేదని తెలుసుకున్నాడు. ఆ నిమిషంలోనే ఆపుకోలేనంతఆకాసు వచ్చింది. దాన్ని బరిసెతో పొడిచి చంపేద్దామనుకున్నాడు. కాని దీపం వెలుతురులో నిద్రపోతున్న గురివి ముఖం

తేసిచూసి ఆగిపోయాడు. తగిన శాస్తి చెయ్యాలి అని జపం చేస్తూ రాత్రంతా గడిపాడు.

తెల్లవారుజామునే లేచి సత్తిగాడు కావిడి బుజానవేసుకుని బయలు దేరాడు. ఇంకా చీకటి మసకగానే వుంది. దాన్ని లేపకుండానే దానితో చెప్పకుండానే సత్తిగాడు గబగబాలేచి వెళ్ళిపోయాడు. ఎక్కడికి వెళ్ళిందీ ఎవరికీ తెలియదు. ఎప్పుడు తిరిగివచ్చేదీ అంతకంటే తెలియదు.

బారెడుపొద్దు ఎక్కినాక కాని గురివికి మెలకువ రాలేదు. ఎవరిని అడిగినా మేము ఎరగం అంటున్నారు. కావిడీ, సరుకులూ గుడిసెలో లేకపోవటం చూసి చీకటితోనే లేచి బేరానికి వెళ్ళివుంటాడని ఊహించింది. మళ్ళా ఇంటికి చీకటి పడేవేళకి తప్పక తిరిగి వస్తాడనే ధీమాతో మామూలుగానే నలుగురితో సరాగాలాడుతూ, పకపకలాడుతూ రోజంతా గడిపింది. మొగుడికి తనమీద కోపం వచ్చివుంటుందని అనుకుంది. కాని తను ఒక్క సరసం విసిరితే చాలు వాడి కోపం ఎక్కడి దక్కడ మటుమాయం అయిపోతుందని గురివి దిలాసా.

చీకటి పడింది. పొద్దు పోయింది. గూడెం సద్దు అణిగింది. కొందరు పడుచువాళ్ళు వెన్నెట్లో కూచుని "బ్రహ్మపట్నం పోవమంటే అడవి అడ్డము అన్నయ్యా" అని పదం పాడుతున్నారు. అంకాలుగాడు మటుకు గుడిసె ముందు నులక మంచం మీద కూచుని "నీకూ నీ వారు లేరూ నాకూ నా వారు లేరూ" అని పాట అందుకున్నాడు.

గురివి గుండెలు దడదడా కొట్టుకున్నయ్. పిట్టలు పొద్దు వాలే వేళకి, ఏ రాత్రి అయేసరికి ఇంటికి చేరుకునే సత్తిగాడు ఇవాళ ఇంకా ఎందుకు రాలేదో? ఎక్కడైనా ఏమైనా ఆపద సంభవించిందేమో నని మనసు దుడుకుగా వుంది. నాలుగు గుడిసెల అవతల తన అత్తా, ఆడబిడ్డా విడిగా కాపురం వుంటున్నారు. వాళ్ళతో వెళ్ళి చెబుదా మనిపించింది. వాళ్ళు తనతో మాట్లాడరు. మొగుడి చేత వేరే కాపరం పెట్టించిందని గురివిమీద వాళ్ళకి గుర్రు. అంతే కాకుండా ఏవో మాయమందులు పెట్టి సత్తిగాణ్ణి వలలో వేసుకుని దాని ఇష్టం వచ్చినట్లు ఆడిస్తున్నదని అక్కసు. అందుకే గురివి వెనకాడింది. ఒక ముద్ద నోట్లో వేసుకుని ఏ వేళకైనా మొగుడొస్తాడేమో నని కుండలో అన్నం మూత పెట్టి నడుం వాల్చింది. "తెప్ప మీదా తేలిపోదాం పదరా" అని అంకాలుగాడు పాడేపాట

గాలితో తేలివస్తోంది. ఆ పాటకి గురివి గుండెలు దడదడా కొట్టుకున్నయి. లేచి వెళ్లి అడబిడ్డని బతిమాలుకుని తనకి గుడిసెలో తోడు పడుకోటానికి రమ్మంది. కానిఆడబిడ్డ రానంటే వచ్చి గురివి ఒక్కత్తే పడుకుంది. అంకాలుగాడు తన పాటు అరణ్యరోదనమని నోరు మూసుకుని నిద్రపోయాడు.

ఆ మర్నాడు కూడా సత్తిగాడు ఇంటికి తిరిగి రాలేదు. అంతా ఆశ్చర్యపోయారు. బేరానికి వెళ్లినా గుడిసెకి చేరుకోకుండా ఇంత సేపు ఎక్కడున్నాడా అని అందరికీ ప్రశ్నగానే వుంది.

వారం రోజులు గిర్రున తిరిగినయి. కాని సత్తిగాడి జాడా జవాబు లేదు. వాడి తల్లికీ చెల్లెలికీ కూడా ఆందోళన ఎక్కువైపోయింది. పోట్లాడి ఇంట్లోంచి వెళ్లగొట్టిందని గురివిని తెగతిట్టి పోశారు. ఇద్దరూ చెరొకవేపుకీ వెతకటానికి వెళ్లారు. గురివి గుండెల్లో రాయిపడింది. ఏమైపోయాడు? ఎక్కడికి వెళ్లాడు? ఇన్నాళ్లెందుకు రాకుండా వున్నాడు? అని ఒకటే ఆందోళన బయలుదేరింది. గుడిసెలో కూచుంటే పిచ్చిలా వెర్రిలా ఎత్తినట్లుగా వుండి మరొక మూలకి వెళ్లి ఆచోకీ తెలుసుకు రావాలని తనూ బయలుదేరింది. గుడిసె దాటి బైటికి రాగానే అంకాలుగాడు ఎదురుగావచ్చి "ఎక్కడికి బయలుదేరావ్?" అన్నాడు. "దేవులాడటానికి" అని గురివి అనేసరికి "బలే బాగుంది. ఈ ఎండలో నువ్వెక్కడికి? నేను వెళ్తానులే" అని తను బయలుదేరి వెళ్లాడు.

అన్ని వూళ్లూ తిరిగి తిరిగి జాడా తెలియక అత్తా ఆడబిడ్డా తిరిగి వచ్చి గొల్లుమన్నారు. గురివి గుండె బేజారెత్తిపోయింది. వెతికి వస్తానన్న అంకాలు గాడు కూడా పత్తా లేకుండాపోయాడు.

ఇంకోవారం రోజులు పోయాక అంకాలుగాడు అరికాళ్లు అరిగిపోయేటట్లు తిరిగి ఇల్లు చేరుకుని ఒకవూళ్లో సత్తిగాడు సరుకులు అమ్ముకోటాని కెళ్లి కలరా తగిలి చచ్చిపోయాడనీ, ఆ వూరివాళ్లే చందాలు వేసుకుని దహనం చేశా-రనీ చెప్పాడు. గురివి గుండెలు బాదుకుని ఏడ్చింది. ఒకరోజంతా ఏడుస్తూ మంచినీళ్లు కూడా ముట్టుకోకుండా పడివుంది. సత్తిగాడి తల్లీ చెల్లెలూ దిక్కులు దద్దరిల్లేటట్లు శోకాలు పెట్టారు. అంత దుఖంలోనూ గురివిని అడ్డమైన తిట్లూ తిడుతునేవున్నారు. అదేచావుకి కారణంట. అదే వాడి మనస్సు విరిచిందిట.

దాన్ని కట్టుకున్నప్పట్నుంచీ వాడికి శని చుట్టుకుందిట. అదే వాడికేవో పిచ్చి మందులు పెట్టి చంపేసిందట. ఒకటేమిటి? కడుపు మండి వడ్డివాళ్ళు ఒకళ్లనొకళ్ళు తిట్టుకుంటుంటే వింటే మనభాషలో ఇన్ని వెధవ తిట్లున్నయ్యా అని ఆశ్చర్యం వేస్తుంది! అన్ని తిట్లూ తిని గురివి నోరు మెదపకుండా వూరుకుంది. సత్తిగాడి కోరమీసాలూ అకారడకరాడా నెరిసిన గిరజాలూ, చేతికి వెండిదండకడియం—గురివికళ్లలో మెదులుతున్నయ్. ఎందుకో దానికి సత్తిగాడి చావు కబురు నమ్మటానికి బుద్ధి పుట్టటంలేదు. కాని అంకాలుగాడు ఒట్టువేసిగట్టిగా చెబుతున్నాడు. నమ్మకపోవటం ఎలాగు ?

సత్తిగాడి దినం కూడా జరిగిపోయింది. ఇప్పుడు అంకాలుగాడినే అంతా కులం పెద్దగా ఎన్నుకున్నారు. మొగుడు పోయిన దిగులు పాతబడిపోయి గురివి ఎప్పటిలాగే సరదాగా చలాకీగా తిరుగుతూ నవ్వుతూ కాలం గడపటం మొదలు పెట్టింది. అంకాలుగాడి ఆశలకి అంతు లేకుండా వుంది. తనని మారుమనువు కట్టుకోమని గురివిని అడిగాడు. నాలుగొందల కట్నం, బంగారం గొలుసూ, వెండి సొమ్ములూ పెడతానని ఆశపెట్టాడు. ముందు వొద్దని సణిగినా చివరికి గురివి ఒప్పుకుంది. అది ఒప్పుకోటం, పెళ్లిజరగటం రెంటికి మధ్య వ్యవధే లేదు. గురివి మారుమనువు కట్టుకున్న నాటికి సరిగ్గా సత్తిగాడు చచ్చిపోయి నెల అయింది.

మనువు కట్టుకుంది, కాని గురివి గుండెల్లో దుడుకు తగ్గలేదు. సత్తిగాడి రూపం సింహస్వప్నంలాగా అస్తమానమూ గుర్తుకొస్తుంది. నిజంగా చచ్చిపోయాడా అని అంకాలుగాణ్ని నిగ్గదీసి ఎన్నో సార్లు అడిగింది. వాడు బల్లగుద్ది నిజమేనని చెబుతున్నాడు. అయినా దాని ఆందోళనతగ్గటం లేదు. ఏనిమిషాన ఏం ఆపద మూడుతుందో అని ఒకటే దిగులుగా వుంది. ఈ కాపురం అగ్ని పర్వతం మీద నివాసంలాగా వుంది. ఏ నిమిషంలో ఇదంతా బద్దలయిపోతుందో నని భయంతో గురివి దద్దరిల్లుతోంది.

గురివి మునపటి లాగా సరదాగా లేదని అంకాలుగాడు పసికట్టాడు. ఆ ఊరువొదిలేసి ఇంకో చోటికి లేచిపోతేకాని గురివి మనస్సు బాగు పడదనుకున్నాడు. కాని ఆ రాత్రి గురివి మరీనిగ్గదీసి అడిగింది. నువ్వు తెచ్చిన కబురు నిజమేనా? అని నిలవేసింది. ఎల్లాగో మాట దాటేశాడు. "నిజమైతేనేం కాకపోతేనేం? మనం దూరదేశం వెళ్లిపోతాంగా" అన్నాడు అంకాలుగాడు. "ఎప్పుడూ?" అందిగురివి. ఎల్లిపోదాం, ఎల్లుండి బేస్తారం మంచిదని బాప-

తెలుగు మాటల ఆత్మకథలు

శ్రీ ఖండవల్లి లక్ష్మీనిరంజనం M. A.

ఉపక్రమణిక

తెలుగు మాటల ఆత్మకథలను చెప్పింప బిలిచినాము. ఈ మాటలను ఎక్కడనుండి సేకరింపవలెను? నిఘంటువుల నుండియా? వాఙ్మయగ్రంథముల నుండియా? నిఘంటువులలోని మాటలు నీటినిబాసిన కమలముల వంటివి. అవి వాడిపోయినవి. కొన్ని నిఘంటువులు ఈ పదములు సాహిత్య గ్రంథములలో ఏకడ వాడబడినవో యెత్తి చూపి వానికి కొంత ఊపిరి పోసిన— మాట నిజమే. శబ్దరత్నాకరము సూర్యరాయాంధ్ర నిఘంటువు వంటివి మన భాషలోని పూర్వ నిఘంటువులు. ఆంధ్రనామ సంగ్రహము వంటివి మాటలవరుసలను మాత్రమే కూర్చి సమర్పించినవి ఇవి యమసింహుని యముగు బాపలలో నవమను పర్యాయపదముల నొకచో మాలకట్టినవి. "ముకరాంటి యరపది సోముల వేలుపు, మినునిగదయ్యాంబు, మిత్తిగొంగ" ఈ రీతనుండును. పదములకు మహాకవుల రచనల నుండి ప్రయోగముల నెత్తిచూపు పద్ధతి ఆంగ్లమునుండి మనకు వచ్చినట్లు కన్పించెదును......

కాగా ఈ మాటలను పూర్వశాసనములు, వాఙ్మయ గ్రంథములు (సాహిత్యము, లక్షణగ్రంథములు, శాస్త్రగ్రంథములు) లిఖితస్థితిని అందుకొనని ప్రజావాఙ్మయము, నేటి జనుల వాడుక, ఆయా ప్రదేశముల నుండి సేకరింప వలెను. వీనిలో చిన్న పెద్ద భేదముకాని; ముఖ్యము అముఖ్యము అని కాని, ప్రాత క్రొత్త వివక్షతకాని, గ్రాంథికము వ్యావహారికము అను పక్షపాతముకాని చేయరాదు. ఫలానా మండలములో వాడుక యందున్నవి సుసాధువులు, అన్యమండలములలోనివి వికృతి రూపములు, అను నహంభావమును దరికిరాదు. మండలము అన్నప్పుడు ఏమండలము? భౌగోళికమా? గోదావరి, కృష్ణ, ఓరుగల్లు, కరీంనగరము వంటివా? లైంగికమా అనగా స్త్రీ పురుష భేద సూచకమా? లేక వర్ణము, తెగ, జాతి, గుంపు, వృత్తి, పండిత పామర భేదము. వీనిని నిర్దేశించునదా? ఈ వివిధమండలములలో వాడుకలోనున్నవి, వానినుండి తొలగినవి అగుమాటలు మన కథానికలోనికి రావగినవే. రాగా పోగా ఈ మాటల విషయమై ఏదైనా ఒక వలపక్షము చేయబూనుకొన్నచో—సభ్యమా—అసభ్యమా, అను వివక్షణమాత్రమే పాటించుచుందుము. ఇట్టి పదములనే అసభ్యములు, అశ్లీలములు, తిట్లు, బూతులు అని చెప్పుచున్నాము.

పాపము! కిటుస నల్ల కొయ్యిలవాడ ఒక దృష్టితో చూచిన అన్యాయమే యనిపించును. అవి చేసిన నేర మేమి? కొన్ని గుహ్యావయవములను, జుగుప్స్యములని జనులు అనుకొనే భావములను ఈ మాటలు ప్రతినిధులుగ నుంటున్నవి. వాటిని ఉచ్చరించినప్పుడు, ఒక విధమైన సాంఘిక

నీతికని, శిక్షణకును అలవాటుపడిన మనకు బుగ్గలు ఎఱ్ఱవారుచున్నవి. అనగా సిగ్గుపడుచున్నాము. వాటిని వినినప్పుడు గోప్యమైన యొక మానసిక వికారము మనలో కలుగుచున్నది. దాని యను-భావమే పైన చెప్పిన కపోలరక్తిమ. పసవల్చి బాల బాలికలు ఈ మాటలు విన్నప్పుడు ఎఱ్ఱవడరు. డిల్లపోరు. వారిలో బూతుమాటలుకూడ ఎట్టి మానసిక వికారమును కలిగించుట లేదుకదా. కావున బూతుమాటలు వక్తృశ్రోతల మనః ప్రవృత్తులను బట్టియే అసభ్యము లగుచున్నవి కాని నైసర్గికముగ వానిదోష మేదియులేదు.

అవియు పవిత్రములే. శబ్దబ్రహ్మ నిశ్వసితములే. సప్రయోజనములే. ఉపేక్షింపరాని శరీరావయవములను, మానసిక భావములను అవి బోధకములై యున్నమాట కాదన జాలము. కవి, వానిని విడిచి పెట్టినను, శాస్త్రజ్ఞుడు వానిని త్యజింపలేడు. శారీరకశాస్త్రజ్ఞునకును వైద్యశాస్త్రజ్ఞునకును, ఎల్ల, ఇతరపదములవలెనే ఇవియు. అవసరమైనవే. వీనిలో సభ్యతాసభ్యతాజిజ్ఞాస చేసినచో అతని శాస్త్రమే నడువదు. కొంచెము తెరమరుగుగానుండుటకై పచ్చితెలుగుమాటలను వాడక, పండి ఎండి కొయ్యబారిన సంస్కృత పర్యాయపదములను వాడుకొని ఈ శాస్త్రజ్ఞుడు కాలము వెళ్ళబుచ్చుకొనవచ్చును.

మొత్తముమీద బూతు మాటలు, తిట్టు పదములు, అన్నియు భాషలో అంతర్భాగములే, ముఖ్యస్థానము వహింపదగినవేయని యొప్పుకొనక తప్పదు. అయినను పాప మీకడజాతి-మాటలనుగురించి జాలివహించి విడిచిపుత్తము. అదృష్టవశమున, కడజాతిమాటల సంఖ్య మొత్తము పదములసంఖ్యలో చాలతక్కువ నిష్పత్తియందున్నది. కనుక ఉపేక్షించినను ప్రమాదములేదు. కవులనుగూడ వీనిలో సుందరమైనవానిమీద మోజులేకపోలేదు. లేకున్నచో పింగళిసూరనవంటి మహాకవి "శ్రీ చన్గొంపల" నని కావ్యమెత్తుకొనునా? శిల్పకారుడు, చిత్రకారుడుకూడ సుందరములైన గోప్యావయవములను శిల్పించుచు చిత్రించుచునేయున్నారు. నిరపరాధులైన ఈ కడజాతిమాటలను బూతుపదములనుటకన్న చాటుమాటలు అనుట సమంజసమని చెప్పుచు, గోప్యపదముల తత్త్వవిచారణము ముగింతుము.

మనము పెట్టుకొన్న ప్రమేయములో గ్రాంథికపదములు, వ్యావహారికములుకూడ చేర్చియున్నాము. ఈ యుభయములనుగూర్చి చెప్పుట అవసరమా? గ్రాంథికశబ్దములను మాత్రము పవిత్రభాషావేదికమీదికి రానిచ్చిన చాలదా? అపభ్రంశములనదగిన వ్యావహారికరూపములకు సమున్నతస్థానమీయనేల? ఇత్యాదిప్రశ్నలు జనించును. ఈ విషయమై అనగా, సుశబ్దోపదేశము చేయవలెనా? లేక అపశబ్దోపదేశము చేయవలెనా? లేక ఉభయమును చేయవలెనా? ఏవంలాఘవము, ఇత్యాదిప్రశ్నలు పతంజలి మహాభాష్యములో వేయబడినవి. సమాధానము

ఈయబడినది. అట్లే ఒకొక్క శబ్దకూటమునకు ప్రతినిధియైన యొక్క శబ్దమునుగూర్చి ప్రసంగించిన చాలదా ? ప్రతియొక్క పదమునుగురించి ఆత్మకథ వివరింపనేల, ప్రతిపద పారాయణము అవసరమా ? సాధ్యమా ? అను ప్రశ్నలుకూడ భగవత్పతంజలి వేసికొని సమాధానమిడినాడు. విజ్ఞానప్రదమైన ఈ చర్చను దృష్టియందుంచుకొని తెలుగుమాటల ఆత్మకథల ప్రమేయమును ముందు ముందు నిర్ణయింతము.



కవిత

రంగం, రణరంగం, సంఘం

"భాగి"

సంఘం చదరంగం గదిలో
కాలం గీసిన గిరిలో
బంటును — బందిని;
బొందిలో ప్రాణం గంతులు వేయగ
బంటును, బందిని;
గెంతిన, రాజును కట్టగ
కాలం గీసిన గీటును దాటగ
ఉదయం ఉదయం పగులును హృదయం
పగిలిన హృదయంలో విచ్చును ఉదయం



కన్నడ సాహిత్య ప్రారంభ యుగము

శ్రీ హెచ్. బి. కులకర్ణి. M. A.

భారతీయ నాగరికత, సంస్కృతుల వలెనే కన్నడ సాహిత్య ప్రారంభయుగం కూడా అత్యంత ప్రాచీనమైనది. కాని చరిత్రకారులు రచించిన కన్నడ సాహిత్యచరిత్ర నిర్దిష్ట ప్రమాణాలపై గాక కేవలం కల్పనపై ఎక్కువ ఆధారపడి ఉన్నది. అయినా అక్కడక్కడ లభించిన కొద్దిపాటి ఆధారాలనుబట్టి భారతీయ సాహిత్య నిర్మాణ వికాసాలలో ప్రముఖపాత్ర వహించినకన్నడ భాషా ప్రారంభమును, అజ్ఞాత భూతకాలంలో అన్వేషించటం మనోరంజకం కాకపోదు. మొహెంజదారో శిలాలలో దొరికిన చిత్రలిపులను అర్థం చేసుకోటానికి ప్రయత్నించిన శ్రీ హెరాస్‌గారు వాటిలో ఉన్న కన్ననీర్ జాతికీ "కన్నడిగ" జాతికీ పోలికలున్నవని చెప్పారు. ఈ మాట వాస్తవమని విశ్వసించినట్లయితే, మొహెంజదారో నాగరికత ఉన్నత శిఖరాల నందుకున్న రోజుల్లోనే కన్నడం ప్రచారంలో ఉండేదని ఒప్పుకోకతప్పదు తరువాత అనేక యుగములు గడచిపోయిన పిమ్మట వెలువడిన మహాభారతంలో "కర్ణాట" శబ్దము స్పష్టంగా కనబడుతున్నది. ఈ గ్రంథంలోనే మరొకచోట "మహిషక," "వనవాసిక" "కుంతల" దేశముల వర్ణన కనిపిస్తున్నది. వాటినే నేడు "మైసూరు" "వనవాసిక" "ఉత్తర కర్ణాటకం అనే పేర్లతో వ్యవహరిస్తున్నారు. కాని స్పష్టమైన ప్రమాణాలు దొరకక పోవటంవల్ల, క్రమబద్ధమైన చరిత్ర వ్రాయటం సాధ్యంకావటం లేదు.

క్రీ. పూ. 300 సంవత్సరములనాడు కర్ణాటక దేశాన్ని పాలించిన శాతవాహన చక్రవర్తుల పేర్లు, "పులిమాయి" "హాల" మొదలైనవన్నీ శుద్ధకన్నడ శబ్దాలే. శాతవాహన చక్రవర్తులు కన్నడభాషాభిమానం కలవారనీ, కన్నడభాషకు ఆశ్రయదాతలనీ; ప్రసిద్ధ మహారాష్ట్ర చరిత్రకారు డొకడు తన గ్రంథంలో ఉల్లేఖించాడు.

ఒకొకప్పుడు కల్పనాకథ కంటె కూడ చరిత్ర ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఆక్సి-రింకస్" అనే చోటును త్రవ్వినప్పుడు రెండవ శతాబ్దం నాటి నాటకగ్రంథం ఒకటి బయట పడింది దానిలో కొన్ని కన్నడ వాక్యాలుండటం చూస్తే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. దాని వలన కన్నడ భాష రెండవ శతాబ్దంలోనే విరివిగా మాట్లాడబడుతుండేదనీ, ఆయుగంలో కన్నడ సాహిత్యానికి ప్రచారం ఉండేదనీ స్పష్టమవుతున్నది. అందువల్లనే విదేశీయులు ఈ భాషను నేర్చుకొని ఉంటారు. అయినా ప్రాచీనతమమైన కన్నడగ్రంథం ౯ వ శతాబ్దంలో మాత్రమే వ్రాయబడినట్లు తెలుస్తున్నది. ఈ గ్రంథము 'నృపతుంగ' రచితమైన 'కవిరాజ మార్గము'. ఆచార్యదండి రచించిన 'కావ్యాదర్శము' ఆధారంగా తీసుకొని వ్రాయబడిన కావ్యగ్రంథమిది. మధదిసాధన, విశేషఅధ్యయనం చేసిన పిమ్మటనే

ఇటువంటి కావ్యగ్రంధరచన జరగడం సంభవం. ఈ గ్రంధంలో ప్రాచీన కన్నడ శైలి పళగన్నడాన్ని గూర్చి చర్చించబడినది. ప్రాచీన కన్నడ కవులకూ, వారికి సంబంధించిన విమర్శలకూ, ఇందులో ఎకువ ప్రాధాన్యం ఇవ్వబడినది. ఈ గ్రంథంవల్ల గేయకథా శైలి కూడ ఆనాడు ప్రచారంలో ఉండేదని అవగత మౌతున్నది. ఈ శైలిలో గద్య పద్యములు రెండూ ఉండేవి. ఈ శైలి ప్రజారంజకం కావటంవల్లా, విరివిగా ప్రచారంలో ఉండటం వల్లా అనేకులు గొప్ప గొప్ప రచయితలు కూడ ఈ శైలిని పరిగ్రహించారు. ప్రాచీన కాలంనుండి ప్రచలితమై యున్న "బేదండే" చేత్తాణ అను ఛందస్సులు కూడా ఇందులో చర్చించ బడినవి. ఈ శైలులు రెండూ, స్వతంత్రమైనవిగా భావించ బడుతున్నవి, కాని ఈ గ్రంథానికి ఆధారమైన సాహిత్యసంపద లభించక పోవడం కేవలం మన దురదృష్టమే. అయినా ౯ వ శతాబ్దానికి పూర్వం కూడ సాహిత్యనిర్మాణం సాగుతుండేదని మనము దీనిని బట్టి ఊహించవచ్చును. ఈ గ్రంథంలో చర్చించబడిన "దుర్వినీతుడూ" క్రీ. శ. ౬ వ శతాబ్దం నాటి గంగరాజు ఒకడేనని వర్ణనవలన విశదమవుతున్నది. శిలా శాసనాలవలన గంగరాజు గొప్ప విద్వాంసుడనీ, లేఖకుడనీ కూడా తెలుస్తున్నది. "చూడామణి" అనే గ్రంథం పేరుకూడా ఈ శాస్త్రంలో కనిపిస్తున్నది. ఇది జైనధర్మతత్వజ్ఞానాన్ని బోధించే తత్వశాస్త్రం. దీనిలో ౯౬ వేల పద్యాలున్నవి. దీనిని శ్రీ తుంబులురాచార్యులు రచించారు. ౯ వ శతాబ్దానికి పూర్వంకూడా కన్నడభాష, కన్నడసాహిత్యం బాగా ప్రచారంలో వుండేవనీ. ఉన్నతస్థితిలో వుండేవనీ, ఈ గ్రంథంవల్ల మనకు ఋజువు అవుతున్నదని కన్నడ విద్వాంసులు శ్రీ ఆర్. నరసింహాచార్యులు గారు వ్రాశారు.

క్రీ. శ. ౫ వ శతాబ్దం నుండి లభించిన కన్నడశిలాశాసనాల సంఖ్య పెరుగుతున్నది. వీటిలో కన్నడ సాహిత్య సౌందర్యం చకగా కనిపిస్తున్నది. మైసూరు రాజ్యంలో "హాల్మిడి" అనేచోట దొరికిన క్రీ. శ. ౪౫౦ నాటి శిలాశాసనం కన్నడ భాష పుట్టు పూర్వోత్తరాలను వెల్లడిస్తున్నది. కన్నడభాషపై పడిన సంస్కృతభాషా ప్రభావం ఇందు స్పష్టంగా గోచరిస్తున్నప్పటికీ, కొన్ని పురాతన శైలికి సంబంధించిన వాక్యాలుకూడ ఇందులో మనకు దృష్టిగతమౌతున్నవి. వీటివలన ఈ భాష ఇంతకంటెకూడ ప్రాచీనమైనదని స్పష్టమవుతున్నది.

సుమారు ౫ వ శతాబ్దంలో వ్రాయబడిన ఛందోబద్ధరచన ఒకటి ఒకశిలాశాసనంలో లభించింది. కన్నడ భాషలోని ఛందోబద్ధ రచనలలో ఇది మొదటిది కావచ్చు. ఇందులో గుణమధురుడు అను నాయకుని గూర్చి బాగా ప్రశంసించబడినది. దీని భాష చాలా ప్రాచీనమైనదన్నట్లు గోచరిస్తున్నది. దీనిశైలి, విషయము, కావ్య లక్షణ సమన్వితమైనవి. క్రీ. శ. ౭౦౦ నాటి బాదామి, 'శ్రావణబెళగొళ' ల శిలాశాసనాలు, చకని పదగుంఫనము, అలంకార

సౌందర్యము మొదలగువాటికి మచ్చుతునకలు. కన్నడ సాహిత్యము ౯ శతాబ్దము నుండి ప్రారంభమయిందనడంలో సందేహానికి తావు లేదన్న దీని తాత్పర్యం

నృపతుంగుని "కవిరాజ మార్గము' కన్నడ సాహిత్యంలో చాల ప్రధాన మైనది. కన్నడులనూ, నాడి దేశమునూ వర్ణిస్తూ, ఈ ప్రదేశము కావేరి నుండి గోదావరి వరకు వ్యాపించి ఉన్నదని వ్రాశాడు నృపతుంగుడు. ప్రజలలో కావ్యాభిరుచి చాలా ఉన్నదనీ, నిరక్షరాస్యులైనా ఉత్తమ కవిత్వాన్ని వ్రాయగలిగి ఉన్నారనీ కన్నడులవిషయంలో ఆయన వ్రాశాడు. "చదువు-"రానివారు కూడ" కావ్యప్రయోగపరిణితమతులై యుండేవారని వక్కాణించాడు. కావ్య-విషయంలో ఆయన చెప్పినమాటలుకూడ అమూల్యమైనవి. ఆవన్ని కావ్యలక్షణాన్ని గూర్చి "ఆయన" అధిక్రృత సత్సరసార్థ ప్రధా [illegible] — అఖిలభువనహితః" అని నుడివాడు.

కన్నడ సాహిత్యానికి ఆద్య ప్రవర్తకులు జైనమతీయులనే విషయం నిర్వివాదమైనది. అందువల్లనే కన్నడ ప్రాంతీయులలో జైనమతం విశేష ప్రచారాన్ని పొందింది. ఆనాటి రాజభాష సంస్కృతమయినా జనసామాన్యం మాట్లాడేది. కన్నడమే జైనమతాచార్యులు ప్రజల సౌకర్యం కొరకు, ప్రజల భాషలోనే తమమత ప్రచారం చెయ్యటం ఉచితమని భావించారు. ఈదృష్టితోనే వారు కన్నడ భాషలో గ్రంథనిర్మాణం ప్రారంభించారు. దీనివలన జైనమతంతోపాటు కన్నడ సాహిత్యం కూడ దిన దినాభివృద్ధి నొందినది. వాఙ్మయ చరిత్ర దృష్టిలో ఇది చాలా మహత్తరమైన విషయం. జైన విద్వాంసులు చక్కని సంస్కృత భాషాపరిచయం కలవారైనా, అత్యంత సరళమైన వ్యావహారిక భాషలో తమ మతగ్రంథాలను నిర్మించారు. సంస్కృత సాహిత్యంతో సన్నిహితసంబంధం కలవారవటంచేత, దానిలోని అమూల్య జ్ఞానసంపదను కన్నడులకు అందచేయ గలిగారు. ఈ విధంగా జైనపండితులద్వారా కన్నడ సాహిత్యం దినదినాభివృద్ధి నొందినది.

ఇటు కన్నడ గద్య పద్య లేఖకులు సంస్కృతంతో సమానంగా కన్నడాన్ని గద్దెనెక్కించాలని కలలుకన్నారు. దాని కోసం వారు నిర్విరామ కృషిచేశారు. అటు జైనమతాచార్యులు తమ మతాన్ని వ్యాప్తం చేయుటం కొరకు ప్రజా భాషలో సాహిత్యం సృష్టించారు. దానిలో కన్నడభాష, సాహిత్యములు దుతగతితో పురోగమించినవి. కొంతమంది అనువాదకులు సరసమైన భాషలో మూలగ్రంథమును అనువదించటమే గాక తమ స్వతంత్ర ప్రతిభనుకూడ ప్రదర్శించారు. "కవిరాజమార్గము" ఉత్సాహవంతులైన ఈ సాహిత్య నిర్మాతలకు విశేష ప్రోత్సాహాన్ని కలుగ జేసింది.

౧౦ వ శతాబ్దంలో "పంపకవి" తన సరససుందర సాహిత్యనిర్మాణం ద్వారా కన్నడ సాహిత్య స్వర్ణయుగాన్ని ప్రారంభం చేశాడు. అందువల్లనే "పంపకవి" ఆదికవియను బిరుదు వహించాడు. అతని కవితలో వైదిక, జైనమతములలోని ముఖ్యసిద్ధాంతాల సమన్వయం గోచరిస్తుంది. కన్నడభాషలోని సారళ్య వైశిష్ట్యాలతో సంస్కృతభాషలోని సౌందర్యాన్ని మేళవించడం పంపకవిలోని రెండో విశేషం. ఈ కారణం వల్లనే అతని తరువాత కన్నడ కవులందరి మీదా అతని శైలితాలూకు ప్రభావం హత్తుకొన్నది.

౧౦ వ శతాబ్దంలో కన్నడసాహిత్య స్వర్ణయుగానికి నాందీప్రస్తావన ఏర్పడిందని పైనవివరించేసియున్నాం. సంపూర్ణకావ్యప్రవర్తకుడైన పంపకవినే పేరుతో ఈ యుగాన్ని పంపయుగమని కూడా అంటున్నారు. ఈ యుగానికి కన్నడసాహిత్యంలో విశేషస్థానం కలుగచేసిన కవులందరి పరిచయాన్ని పొందుపరచటం అవసరం.

పంపకవి రచించిన గ్రంథములు రెండు. (౧) "విక్రమార్జున విజయము." దీనినే పంపభారత మంటారు. (౨) ఆదిపురాణము. ఈ రెండు రచనలు క్రీ. శ. ౯౪౧ నాటివి. "శాంతి పురాణం" రచించినవాడు పొన్న. ఈయన క్రీ. శ ౯౫౦ నాటివాడు. ౯౭౮ సం|| లో చాముండ రాయడు "చాముండ పురాణము" రచించాడు. ఇదే కాలమునకు చెందిన "రన్నకవి" రచితములైన "గదాయుద్ధము" "అజిత పురాణము" అను రెండు గ్రంథములు ప్రసిద్ధమైనవి. నాగవర్మ "బాణకాదంబరి"ని కన్నడంలోనికి అనువదించాడు. ఒక పుస్తకం ఆధ్యాత్మిక విషయాలపై వ్రాస్తే, మరొక పుస్తకం లౌకిక విషయాలపై వ్రాయాలనే ఆచారాన్ని ఆరోజులలో కవులు పాటించేవారు. వీటిని ఆగమిక కావ్యములు అనేవారు. తరచు రామాయణ మహాభారతముల నుండిగాని, లేక జైనకథలనుండి గాని వస్తువు నెంచుకొని కావ్యరచన చేయబడేది. స్థానాభావం వల్ల ఆగమికరీతికి ఒక ఉదాహరణను, లౌకికరీతికి ఇంకొక ఉదాహరణను మాత్రమే ఇక్కడ పొందుపరుస్తున్నాను.

"మహాకవి పంప" ని "ఆది పురాణము" ఆగమిక కావ్యరీతికి మంచి ఉదాహరణ. ఇందులో కేవలము మతవిషయాలేకాక కావ్యలక్షణాలుకూడా నిండి ఉన్నవి. మతబోధ, కావ్యశిల్పము, ఈ రెండు దీనిలో పడుగు పేకలవలె ఉన్నవని చెప్పవచ్చును. మత విషయములందు పంపకవికి ఆసక్తి మెండు. అందువల్లనే జపతపములు, ధర్మోపదేశములు మొదలైన వాటికి అతని రచనయందు ప్రాధాన్య మేర్పడినది. పంచమహాకల్యాణాది మతవిషయకచర్చలు అని వార్య మైనప్పటికి, వాటితోపాటు కావ్యలక్షణాలను చక్కగా నిర్వహించుకుంటూ రావడంలో పంపకవి ప్రావీణ్యం కనపడుతున్నది. తన రచనలో పంపకవి పై విషయాలతోపాటు నాటకీయ

తత్త్వానికికూడ ప్రాధాన్య మివ్వటంచేత వాటిని చదవటంలో అమితమైన ఆనందం కలుగుతున్నది. ఆ సమయంలో మనుష్యుడు దైవనిర్ణయానుసారము, పుట్టినది మొదలు గిట్టేవరకు తన పురోభివృద్ధికోఅకు చేసే ప్రయత్నాలన్నీ కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయి. ఇట్టి తరుణంలో మనుష్యునికి శారీరక విషయవాంఛలన్నీ నశించి అలౌకిక సుఖానుభూతి కలుగుతుంది. మానవుడు సహజంగా సాంసారిక సుఖాలవైపు ఆకర్షించబడుతూ వుంటాడు. అందువల్ల ఆడంబరంలోను, అజ్ఞానంలోను పడి దారితెలియక తంటాలుపడుతూ ఉంటాడు. ఇంద్రియ వాంఛలను సంతృప్తి పరచటానికి, అధికారాన్ని హస్తగతం చేసుకోవటానికి, విశ్వమంతా తన కీర్తి చంద్రికల్ని వెదజల్లటానికి, భగీరథప్రయత్నం చేస్తూ ఉంటాడు. కాని ఎంతచేసినా అతనికి మనశ్శాంతి లభించదు. అగ్నిలో ఆజ్యం పోసినట్లయి అతని తృష్ణ అతిశయిస్తుంది. దానికి ఫలితంగా నిరాశ, నిస్పృహ, అతనిని ఆవరిస్తాయి. కాబట్టి మానవుడు సాంసారిక విషయ వాంఛలను త్యజించిననాడే నిజమైన మనశ్శాంతి పొందుతాడు. ఇదే "ఆదిపురాణ" సందేశం.

ఈ గ్రంథంలో పుస్తకమంతా ఒకే కథ కాకుండా ఆదినాథునకు సంబంధించిన అనేక కథలు వర్ణించబడ్డాయి. ఆదినాథుడొకజన్మలో లలితాంగుడను నామధేయం ధరించాడు. అతని పత్ని స్వయంప్రభాదేవి. ఇద్దరి ప్రేమా ఉదాత్తమైనది. అతడు మృత్యువు తమ ప్రేమకు విఘాతం కల్పిస్తున్నదని మిక్కిలి భయపడతాడు. మృత్యువు బారినుండి తప్పించుకోడానికి కోటి దేవతలకు మ్రొక్కుతాడు. అతనిస్థితినిచూచి, కవి సందేశమిస్తాడు. మృత్యువు నిన్నే కాదు, లోకంలో పుట్టిన ప్రతిప్రాణినీ వెన్నంటి ఉంటుంది. దీని కరాళదంష్ట్రలనుండి తప్పించుకోగల ధీమంతు డెవడూ లేడు. అమరులుకూడా ఏ నాడైనా మృత్యువువాతపడవలసినవారే. జన్మమృత్యువులు, సుఖదుఃఖములు, మొదలైన ద్వంద్వాలతోకూడిన కాలచక్రంనుండి ముక్తిపొందడం ఎవరికి సాధ్యం ? ముక్తిపొందటమనేది ఈ ధర్మంద్వారానే సంభవంకావాలి. ధర్మాన్ని శరణు జొచ్చినట్లయితే జన్మమృత్యు బంధనాలనుండి విముక్తి పొందటం సాధ్యంకావచ్చు. "లలితాంగుని మృత్యు వృత్తాంతము, అతని భార్య కరుణావిలాపము మొదలైనవి ఆవశ్యపఠనీయాలు.

అలకం మందారశూన్యం, కదపు మకరికాపత్రశూన్యం, లలాటం
తిలకాలంకార శూన్యం, ఘనకుచయుగళం హారశూన్యం, నితంబం
కలకాంచీదామ శూన్యం, చరణయుగళం నూపురాలాపశూన్యం,
లలితాంగం పోదుడాయూ తగిపివమనితం, నిర్ఝరారణ్య శూన్యం.

మరొక జన్మలో లలితాంగుడు వజ్రజంఘునిరూపంలోనూ, అతని భార్య శ్రీమతి వేషంలోనూ అవిర్భవించారు. ఈ జన్మలో కూడ వీరి ప్రేమగాథ విషాదాంతమైనది.

వారిద్దరూ జీవనయాత్రలో సహయాత్రికులైఉండి చివరకు ఒకేసమయాన జీవితలీల ముగించారు. ఈ కథను అత్యంత మనోహరంగా కవి వర్ణించాడు. అద్యంతాలు రెండూకూడ పాఠకుల హృదయాలను సంగ్రహింపజేస్తున్నవి.

ఒకరోజు రాత్రి వజ్రజంఘునికాకరు వారిశయనగృహంలో అగరుధూపం వెలిగించి కొందరలో శయనమందిరగవాక్షాలను తెరవటం మరచిపోతారు. తత్ఫలితంగా శయన గృహం ధూమావృతమై పోతుంది. ప్రాణవాయువు క్రమక్రమంగా లోపించటం వల్ల చివరకు ఆ దంపతులు స్వర్గస్థులవుతారు. కవి అమిత భోగంవల్ల కలిగే పరిణామాల నికూడ చక్కగా చిత్రించాడు. భోగము అగరు ధూపంవంటిది. అది ఇంద్రియాలకు సుఖం కలుగ చేస్తుంది. కాని చివరకు సర్వనాశనానికి హేతువౌతుంది. కవి ఆ దంపతుల మృత్యుకథకు అంతిమ కావ్యమిట్లా వ్రాశాడు. "జీవన సహచరులై ఇహలోకయాత్ర గడపిన ప్రేమికులు పరలోక యాత్రలోకూడ ఒకే సమయంలో జంటవిడని పయనం ప్రయాణంచేసే అవకాశం లభించడం కంటె పరమానందం ఇంకేముంటుంది!" స్థానాభావంవల్ల అక్షరశః కావ్యాన్నంతనూ ఇక్కడ వర్ణించటం సంభవంకాదు. కావున ఇది సర్వాంగసుందరమైన మహాకావ్యగ్రంథమని చెప్పటంకంటె వేరేమీ చెప్పనక్కరలేదు.

"నీలాంజన" ని నృత్యవర్ణన సంపమహాత్కృష్ట ప్రతిభకు, శక్తికి నిదర్శనమని చెప్పవచ్చును. భరత, బాహుబలుల యుద్ధవర్ణన ఆత్మశక్తికీ, భౌతికశక్తికీ అనంతకాలంనుంచి జరుగుతున్న సంఘర్షణను ప్రతిబింబింపచేసే భవ్యచిత్రము. కల్లా వెదరైనకథాసంవిధానాన్ని ఈ నాటక దృశ్యం క్రమబద్ధంచేస్తుంది. ఈ దృశ్యంలో ఆత్మశక్తిముందు భౌతికవైభవం పరాజయాన్ని పొందటం ఉత్తమంగా చిత్రించబడినది. ఈ భౌతిక ప్రపంచంమీద అంతిమ విజయాన్ని సాధించి తన లక్ష్యాన్ని సిద్ధింపజేసుకోవటానికి మనుష్యుడు అవలంబించవలసిన మార్గం ఇందులో ప్రదర్శించ బడింది.

త్యాగం సర్వసాధారమైనది. కాని మానవ జీవితాన్ని ప్రేమిస్తూ, తన శరీర దౌర్బల్యములున్న మానవునకు ఏ విగింపు కలుగకుండా మహత్తర త్యాగమార్గంలోనికి అతనిని త్రిప్పటానికి ప్రయత్నించే మహాకవులను మనము ఈ యుగంలో దర్శిస్తాము.

ఆదిపురాణము మిట్టి ఉజ్జ్వల నిదర్శనము. ధర్మము, మతమువంటి క్లిష్ట విషయాలను కావ్యరచన కొరకు ఎన్నుకోవడం సాధారణమైనపని కాదు. అయినా పంపకవి తన ప్రతిభవలన జటిలవిషయాలన్నీ కూడా సరళంగా ప్రతిపాదించాడు. పరిమళ భరితమైన పుష్పంలాగ అతని కవిత్వం మనస్సును ఆహ్లాదపరచే సౌరభాన్ని దశదిశలా వెదజల్లుతున్నది. అందువల్ల ఇందులో ధర్మము, కావ్యము పరస్పర సమన్వయంలో అమరత్వాన్ని ఆర్జించాయి.

ఇక లౌకిక కావ్యరీతికి ఉదాహరణ "పంపభారతం" పంపకవి రచితమైన ఉత్తమ కావ్యం. దీనిని "విక్రమార్జున విజయం" అనికూడా అంటారు. మహాభారతాన్ని ఆధారంగా చేసుకొనే ఇది రచింపబడింది. ఇది ఒక ప్రఖ్యాత కథారూపంలో ఉన్నప్పటికీ పాఠకుల కెవరికీ కూడా విసుగు కలుగకుండా రసవత్తరంగా ఉండటంకోసం కవి ప్రయత్నంచేశాడు. కవి దీనిని "సంపూర్ణ భారతము" నే పేరుతో సంబోధించాడు. దీనిలో కవి భారత కథలతోపాటు తన రాజు గుణగణములనుకూడా కీర్తించాడు. అర్జునుని రూపంలో తన రాజగు "అరికేసరి" పరాక్రమాదులను వర్ణించిన ఒక రాజకీయరూపకము ఈ గ్రంథమని దీని తాత్పర్యము.

నిండు సభలో ద్రౌపదికి జరిగిన మానభంగమే మహాభారతమునకు ముఖ్యకారణమనే విషయం సర్వజనవిదితమే. ఈ కారణానికే విశేష ప్రాధాన్యతనిచ్చి కవి వర్ణించాడు. ద్రౌపది కేశాలలోనే నల్లనికురులు ఇమిడి ఉన్నాయనీ, కౌరవ నాశనము, విశ్వరాజవంశనము వాటిలోనే అంతర్గర్భితమై వున్నవనీ, భీముని సామర్థ్యప్రదర్శనకు ఆమె శిరోజములే కారణభూతములని కవి వర్ణించాడు. ఈ కావ్యంలో భీమ ద్రౌపదులకు నాటి అర్జున సుభద్రలకు ప్రాముఖ్య మివ్వబడినది.

కన్నడ కావ్యములలో లేనటువంటి పాత్రపోషణ సూక్ష్మదృష్టిప్రదర్శనముతో కథా సంవిధానం అసాధారణ సృష్టిలో చూస్తే పంపకవి ఒకగొప్ప ఉత్తమ పాత్రనిర్మాత. ఇతడు పోషకుడు అతడు భీముడు, అర్జునుడు, దుర్యోధనుడు మొదలగు పాత్రశీలములను చిత్రించాడు. వ్యాసుడు సైతం గమనించని కొన్ని సూక్ష్మవిశేషములను వ్యక్తపరచాడు. పంపకవి పాత్రలలో కర్ణుని పాత్ర విశిష్టమైనది. అతని శీలముచే ముగ్ధుడై అతని పాత్రను విశిష్టపద్ధతిలో చిత్రించాడు పంపకవి. కర్ణుని ప్రశంసిస్తూ శక్తి, త్యాగము, బలిదానము మున్నగు సద్గుణ సంపత్తిలో అతనితో తులతూగగలిగినపాత్ర మరొకటి లేదని కవి వర్ణించాడు. కర్ణుని వల్లనే 'పంప భారతము' కర్ణ రసాయనమను పేరును పొందినది.

ఈ రచనను 'పన్న' కవి అనుపమానమని ఉగ్గడించాడు. సూక్ష్మపరిశీలన శక్తి, సహజసుందరమగు భాష, ప్రభావవంతములగు పాత్రలు, సహజ నాటకీయ తత్త్వముతో కూడిన కథావస్తువు, గంభీరవ్యక్తిత్వము, మనుషధ్వని, తత్త్వజ్ఞానాత్మకమగు భవ్యత, ఇత్యాది కారణములవలన పంపకవి కావ్య సామ్రాజ్యమునకు సార్వభౌముడు కాగలిగాడు. ఈ కారణం వల్లనే తరువాతి సాహిత్యకులందరు అతనికి నమోవాకములర్పించి అతని అడుగు జాడలను అనుసరించటానికి ప్రయత్నంచేశారు.

"పన్న" కవి మహాభారతకథలోని ఒకవిశేషభాగాన్ని మాత్రం తీసుకుని కావ్య రచన చేశాడు. పంపకవి ప్రభావం ఇతని గ్రంథంమీద కనిపిస్తున్నా, తన స్వతంత్ర కల్పనా

శక్తిని కూడా 'రన్న' కవి ఉపయోగించాడు. ఇతని కృతి పేరు "గదా యుద్ధము". ఆధునిక కల్పనను పోలినకల్పననే ఆధారంగా చేసుకొని రచింపబడినవటంచేత ఇది మనకు మిక్కిలి సమీపంగా ఉన్నట్లుగోచరిస్తుంది. "గదా యుద్ధము" నకు నాయకుడు దుర్యోధనుడు. ఇతని విషాదాంతచరిత్రమే ఈ కథకు మూలాధారము. ఈ కథను గ్రీకు సాంప్రదాయాన్ననుసరించి వ్రాయబడిన విషాదాంత నాటకంవలె కొద్ది మార్పులతో మనం రూపొందించవచ్చు. ఈ దృష్టితో చూచిన ఇది ఆ కాలమున ఏకైక గ్రంథమనటంలో సందేహం లేదు. భీషణ రక్తపాతం, మృతశరీరముల దుర్గంధం, మరణించిన ఆప్తజనుల కోసం చేసే విలాపాలు మొదలైన వాటితో భూలోకనరకం లాగ ఉన్న కురుక్షేత్ర దృశ్యాన్ని హృదయం ద్రవించేటట్లు ఈ కథలో కవి వర్ణించాడు. భీమ దుర్యోధనుల గదాయుద్ధంతో భారత యుద్ధం సమాప్తమవుతుంది. కాని అంతతో ఆగక కవి సమస్త నాగరికత నశించిపోవటం అనేదాన్ని కూడ ఇందులో వర్ణించాడు. 'రన్న' కవి కల్పన శోకరస ప్రధానమైనది. ఇతని దృష్టి భవ్యమైనది. ఇతని రచన ౧౦ వ శతాబ్దం నాటిదైనా నేటికిని దేదీప్యమానంగా వెలుగుతున్నది.

ఇవిగాక ఇతర రచనలు కూడా ౧౦ వ శతాబ్దపు ఆనాటి కృతులు నేటికిని ఈ సరసరచనలన్నియు కన్నడ సాహిత్యాకాశంలో జాజ్వల్యమానంగా ప్రకాశిస్తున్నవి. అనేక శతాబ్దాలు గతించినప్పటికీ, వర్తమాన అభ్యుదయయుగానికికూడా ఇవి అభ్యుదయ పథాన్ని ప్రదర్శిస్తున్నవి. కాని భారత దేశంలోని అత్యల్పసంఖ్యాకుల చేత మాట్లాడబడే కన్నడ భాషలో ఇవి రచించ బడటం మన దురదృష్టం. ఈ కారణంవల్ల సమస్త మానవజాతికి ప్రయోజనకరములైన ఈ గ్రంథములు అత్యంత సంకుచిత క్షేత్రంలో మాత్రం ఉండిపోయినవి. అహింసామార్గమునవలంబించి సమస్త ప్రపంచ వాసులను సత్పథం వైపుకు త్రిప్పగలిగిన శక్తియుక్తులుగల మహాపురుషులను నిర్మించి, అంధకారమయమైన ఆధునిక జగత్తును ప్రకాశవంతమొనర్చగలిగిన అమరశక్తి ఈ గ్రంథములందు ఇమిడి ఉన్నదనటంలో అతిశయోక్తి లేదు.

(అనువాదం: చర్ల జనార్దనస్వామి)



ఆక్రందనం

శ్రీ వసంతదేవ్.

(తెరలో ఆనంద వైశాఖీలో స్త్రీ పురుషుల బృందగానం. నెమ్మదిగా గీతధ్వని పార్శ్వ భాగంలోనికి తప్పుకుని నెమ్మదిగా వినపడుతూ ఉంటుంది. గంభీర కంఠధ్వని. స్పష్టంగా ప్రేక్షకులకు వినపడుతుంది. పృథ్వి జన్మించినదాదిగా ఇదే సంఘర్షణ. ఇది చిరంతన సంఘర్షణ. ప్రకృతి పురుషులూ, పార్వతీ శివులూ, ఊర్వశీ పురూరవులూ, మేనకా విశ్వామిత్రులూ! వేల-వేలు స్త్రీలూ, వేలు వేలు పురుషులూ! జీవిత మహాప్రవాహంలో గడ్డిపరకవలె, గులకరాయివలె కొట్టుకొనిపోవడం వ్యామోహాన్ధ్యంలో ఉద్భ్రాంతమైన అణువులవలె పరిభ్రమించడం. నిత్యమూ కొత్త కొత్త పరిణామాలకూ, కొత్త ఆకాంక్షలకూ స్వాగతం, ఇదే జీవితం. (గీతాలంకారం ఒకసారి) పాపపుణ్యాలను నిష్క్రియ చేయకుండా మనస్సును నిశ్చలం—ధ్వంసం—చేసుకోకుండా జీవితమార్గంలో పురోగమించడమే సిద్ధి. (ఫిడేలు తీవ్రంగా లాగిన ధ్వని) కాదు. మనోవిధ్వంసనం శరీర విధ్వంసనంకంటె వేరు. శరీరాన్ని ధ్వంసంచేయి. చేయి. చేయి. (తబలా మీద ధిమ్మని గంభీర ధ్వని) మూర్ఖుడా! శరీరం ధ్వంసమైపోతే మనస్సుకు అస్తిత్వం ఎక్కడిదోయీ! శరీరాన్ని బట్టి మనస్సు సంచలిస్తుంది. దానిని మంచి మార్గంలోనికి మళ్ళించాలి. ప్రయత్నించు (ఆర్కెస్ట్రా అంతా ఒకసారి మోగుతుంది. ఆనంద భైరవిరాగం వినపడుతుంది) విజనతీరాన తీరంలో కునుకుతూ ఉన్న సంఘారామం. (తెర నెమ్మదిగా తొలగిపోవడం ఆరంభమవుతుంది. గౌతమ సంచిత మానవతా ప్రతీక. అది అస్తప్రాయమవుతున్నది. పశ్చిమదిశనుండి ప్రచండమైన తుఫాను చెలరేగింది. (నేపథ్యంలో తుఫాను ప్రదర్శనం) ఆ తుఫాను ఆర్యసంస్కృతి పునాదులను కదిలించి వేసింది. (నేపథ్యంలో ఆకులు రాలిన ధ్వని) [illegible] దంతపురం [illegible] (నేపథ్యంలో గుర్రపుడెక్కలధ్వని) అయినా ధర్మచక్రాన్ని నీడలో కంపిస్తూ అశోక, కనిష్క నిర్మిత ధర్మస్తూపాలలో తథాగతుని దివ్యసందేశం పరామర్శదారికి ప్రయత్నిస్తున్నది. (నేపథ్యంలో బృందస్వరం—బుద్ధం శరణంగచ్ఛామి. ధర్మం శరణంగచ్ఛామి. సంఘం శరణం గచ్ఛామి. తెరపూర్తిగా తొలగిపోతుంది. ఎదురుగా మధ్యభాగంలో స్వర్ణ వస్త్రాలతో కప్పబడిన బుద్ధుని విశాలవిగ్రహం. కింద కమలంవలె చైత్యం. దానిమీద రత్నజటితాలైన నాలుగు అగరుపాత్రలు ఉంటవి. వాటిలోనుండి సర్పాకృతిలో అగరుధూమం నలువైపులా వ్యాపిస్తూ ఉంటుంది. చైత్యంక్రింద వామపార్శ్వంనుండి దక్షిణ పార్శ్వంవరకు పెద్దసొరుగులబల్ల. ఆసొరుగుల్లో తామ్రశాసనాలూ, తాళపత్రగ్రంథాలూ ఉంటవి. మూర్తి దక్షిణ, వామ పార్శ్వాలలో రెండు గవాక్షాలుంటవి.

ఉదయ ప్రాతఃకాలం. సంఘస్థవిరుడు విగ్రహం ముందు నతమస్తకుడై నిలబడి ఉంటాడు గవాక్షాలలోనుండి కాంతి కిరణాలు లోనికి వ్యాపిస్తున్నవి. నేపథ్యంలో బుద్ధం శరణం గచ్ఛామి అనే ధ్వనులు ఆగిపోయి కోలాహలధ్వని వినవస్తుంది పెద్దగా)

ఈనాటికి విజయపురాసంఘం కీర్తి తిరిగి దిగంత వ్యాప్తి నొందినది. మహాభిక్షు ఆనంద భిక్షువు విజయాన్ని సాధించాడు. (వాక్యం మధ్యభాగంలోనే సంఘస్థవిరుడు తలఎత్తి విగ్రహం వైపు చూస్తాడు. ఒకమారుగా స్త్రీ కంఠధ్వని వినపడుతుంది)

స్త్రీ కంఠధ్వని—నిజమా!

పురుష కంఠధ్వని—అవును, నిజమే.

(సంఘస్థవిరుని ముఖం ఆనందపరిపుష్టిత మవుతుంది. బుద్ధవిగ్రహంముందు సాష్టాంగపడతాడు. ఆర్ద్రస్వరంతో)

సంఘస్థవిరుడు—

ఓ బుద్ధదేవా! నీ ఆశీర్వచనం కావాలి. ఆర్యసంఘం దేశం ఆనందప్రశాంతిగృహం కాదుని—మవుతుంది. (ఆగి) మాంత్రికులంతా అనాచారపరాయణులవుతున్నారు. హీనయానం నశించింది. (ఇంతలో ఆనంద భిక్షువు ప్రవేశిస్తాడు. యువకుడు శక్తివంతుడు. ఆజానుబాహు విగ్రహం. ప్రకాశమానమైన శరీరంమీద కాషాయాంబరాలు. సౌమ్యమూర్తి.) గౌతమ దేవా! నీ ఆశీర్వాదబలంవలన— నీ దయవలన— తిరిగి ఆర్యావర్తం బౌద్ధుల కేంద్రం అయి తీరుతుంది.

ఆనంద:— ఆర్యా! (సంఘస్థవిరుడు తలఎత్తి చూస్తాడు. అతని కళ్ళవెంట నిండిన ఆనందాశ్రువులు తిరుగుతవి. ఆనందుడు స్థవిరుని పాదాలకు నమస్కరిస్తాడు. ఆనందుని గాఢంగా ఆలింగనం చేసుకొంటాడు)

సంఘ:— వత్సా! నీకు సదా జయమగు గాక.

ఆనంద:— మహాపండితులగు బుద్ధభిక్షువులుండగా నాకేమి భయం!

(సంఘస్థవిరుడు కొద్దిగా చిరునవ్వు నవ్వుతాడు.)

సంఘస్థవి— వత్సా! నా ఆశలన్నీ నీమీద ఉన్నవి. విజయపురాసంఘం కీర్తిప్రతిష్ఠలు నీ మీద ఆధారపడి ఉన్నవి. (ఆగి) శరీరం ఆత్మకు ముసుగు. కాని మానవ నేత్రాలకూ జడపదార్థాలకూ కలిగే సమ్మేళనంలోనూ కొంత ప్రాముఖ్యత లేకపోలేదు. ఏమైనా ఈ ఎండుటాకు ఎప్పుడు రాలిపోతుందో! నీవు వెంటనే కార్యభారాన్ని వహించాలి. (విగ్రహం వైపుకు చూస్తూ, ఆలోచిస్తూ) నిర్వాణసుఖమందిరాన్ని చేరుటకు అంతస్సాధనామార్గం

అనవసరమని భావించక, గుణములకు బదులు క్రియావ్యాపారాదులకు లేని పోని ప్రాధాన్యాన్ని కల్పించి వజ్రియానులు దేశమంతటా అశాంతికి కారణభూతులవుతున్నారు.

ఆనంద:— (ఆపి) ఆర్యా! యవను డెవడో వచ్చి ఏవేవో తలతిక్కమాటలు చెపుతున్నాడట. అతడు సిద్ధులను మించి పోయినాడట. అప్పుడప్పుడు అతని వాదం ఖండించరానిదిగా ఉంటున్నదట.

సంఘ:— ఆనందా! ఆవేశపడబోకు. అనుభవంలోనూ, చింతన చేసి ఆర్జించిన జ్ఞానంలోనూ ఈ పాషండతత్వాన్ని పరిభవింపజేసే శక్తి ఉన్నది. (పుస్తకాలు అటుఇటు తిప్పడం ప్రారంభిస్తాడు)

ఆనంద:— ప్రభూ! మూలంలోనే ఏదో తప్పు ఉన్నట్లు కనబడుతున్నది. బాహ్యవాదంలో ఈరోజు నేను జయించినమాట వాస్తవమే, కాని నా మనస్సుకు ఎందుకో సంతోషం కలగటం లేదు. మీరు నేర్పిన విద్యను అనుసరించి గెలవగలిగాను. అంతే. ఏది కూడా.........

(అకస్మాత్తుగా ద్వారం వంక చూసి ఆగిపోతాడు. ఏదో ఒక మూర్తిని తదేకధ్యానంగా ఆనందుడు చూస్తున్నాడు. సంఘస్థవిరుడు కూడా ఆ వైపు చూస్తాడు. ఒక స్త్రీ లోపలికి ప్రవేశించి బుద్ధవిగ్రహానికీ, సంఘస్థవిరునికీ నమస్కారం చేస్తుంది. గట్లను తెంచుకోటానికి ప్రయత్నిస్తున్న నదివలె ఆమె శరీరంలో యౌవనం తొణికిసలాడుతూ ఉంటుంది. ఆమె నీలదుకూలం, శ్వేత కంచుకం ధరించి ఉంటుంది)

సంఘ:— శుభే! నీ వెవరు? ఇక్కడికెందుకు వచ్చావు?

స్త్రీ:— దీక్షను గ్రహించడానికి వచ్చాను. నేను వితంతువును.

సంఘ:— (ఆలోచిస్తూ) గౌతముని సంఘంలో స్త్రీల సంఖ్య పెరిగిపోతున్నది. అమ్మాయీ! దీక్షను గ్రహించి ఏమిచేస్తావు?

స్త్రీ:— వైధవ్యదుఃఖాంధకారాన్ని సంయమ మహాప్రభాతంలో దూరం చేసుకోనగోరుతున్నాను ప్రభూ!

సంఘ:— (కఠోరంగా) నారీ! మనస్సును వశంలో ఉంచుకోవటం అంత తేలిక కాదు. మారుని ఆక్రమణ బలవత్తరమైనది. సౌకుమార్యమనే పుష్పోద్యానంలో విహరించే నారీమణి కఠోరమైన ఎండుటడవిలో పథభ్రష్టురాలవుతుంది. పురుషుడైతే.....

స్త్రీ:— ప్రయత్నంలో స్త్రీపురుష భేదమేమిటి ప్రభూ!

సంఘ:— (కొంచెం మెత్తబడి ఆలోచిస్తూ) ఊ!! (కొంచెం ఆగి) నీ పేరు?

స్త్రీ:— నందిని, ప్రభూ! (ఆనందుడు పుస్తకాలు తిప్పుతూ ఉంటాడు. వారి సంభాషణను జాగ్రత్తగా వింటుంటాడు)

సంఘు:— నీ తండ్రి ఎవరు?

నందిని:— నాతండ్రి స్వర్గస్థుడైనాడు. తల్లి నన్ను పెంచింది. ఈనాడు ఆమెకూడా లేదు. అందుకే గౌతముని శరణు జొచ్చాను.

ఆనంద:— (హఠాత్తుగా ఆమె వంకకుతిరిగి) ఆర్యే! నీ పతిదేవుడైనా సంఘంలో చేరడానికి నీకు అనుమతి నిచ్చారా?

నందిని:— ఆర్యా! పతిముఖం చూచే సౌభాగ్యమైనా నాకులభించలేదు. పదిసంవత్సరాల బాలునికిచ్చి బాల్యంలో నాకు వివాహంచేశారట. ఎవరో దొంగలు ఆబాలకుని హత్యచేశారట. బాల్యంనుండి నాతల్లి నేను విధవనని చెప్పింది. ఆమె మృత్యుశయ్యపైఉండగా కులగౌరవానికి ఏవిధంగానూ కళంకం రానీయనని ఆమెకు నేను వాగ్దానంచేశాను.

(ఆనందుడు ఆలోచనలో పడతాడు. అతనిముఖంమీద దుఃఖం వ్యక్తమవుతూ ఉంటుంది.

(నేపథ్యంలోనుండి ఒక వృద్ధభిక్షువు బుద్ధగృహత్యాగ ఘట్టాన్ని గానం చేస్తాడు)

సంఘు:— (విగ్రహం వంక చూస్తూ) స్త్రీలుప్రవేశించి సంఘం ఆయుర్దాయాన్ని తగ్గించివేస్తున్నారని గౌతముడు సెలవిచ్చారు. బుద్ధుడే ఆపలేనిదానిని నేనెట్లా ఆపగలను? (ఆగి నెమ్మదిగా) ఆర్యే! ప్రవ్రజ్యను గ్రహించుపద. ఈనాటి నుండి నీవు గౌతమోపాసికవు. సంఘధర్మానువర్తినివి. అను బుద్ధం శరణం గచ్ఛామి. ధర్మం శరణం గచ్ఛామి. సంఘం శరణం గచ్ఛామి.

(నందిని ఆపై వాక్యాలను మధురంగా ఉచ్చరిస్తుంది. నేపథ్యంలో సంగీతం కఠోరంగా వినపడుతుంది. ఆనందుడు కింకర్తవ్యతావిమూఢుడై ప్రవ్రజ్యాగ్రహణానికై సంతోషంగా వచ్చిననందిని ముఖదీప్తిని క్రీగంట్లతో చూస్తుంటాడు. అపరాధివలె నతమస్తకుడై ధ్యానమగ్నుడవుతాడు. గవాక్షంలోనుండి వచ్చేకాంతి కొద్దిగా తగ్గుతుంది. సంఘస్థవిరుడు ఆనందుని వైపు సశంకిత దృష్టితో చూస్తుంటాడు.)

(తెర పడుతుంది)

రెండవ దృశ్యం

శీతకాలం వచ్చిందని తెలియచేయడానికి బుద్ధ విగ్రహంముందు రెండు అగ్ని పాత్రలు పెట్టిఉంటవి. అంతా అంధకారం. ఆ అగ్నికుండాల వెలుతురులో ఒకమానవరూపం కనపడుతూ ఉంటుంది.

తెరతొలగడంతోనే నందిని విగ్రహాన్ని శుభ్రపరుస్తూ కనపడుతుంది. ఒక పట్టు వస్త్రంతో నిర్మాల్యాన్ని తొలగించి వేస్తుంటుంది. సంఘస్థవిరుడు గవాక్షంలో నుండి బయటకు

ఉదాసీనంగా చూస్తూ ఉంటాడు. ఆనందుడు భూమిపై కూర్చొని పలకపైన గీతలుగీసి లెక్క వేస్తూ ఉంటాడు. అతడు దుఃఖంగా కనపడుతూ ఉంటాడు.

నందిని ఒకసారి లేచి, కూర్చొని, తిరిగిలేచి విగ్రహం నలువైపులా తిరిగి తన పనిలో తాను నిమగ్నురాలై ఉంటుంది. సంఘస్థవిరుడు అర్ధమని కన్నులతో ఆమెను తదేకధ్యానంగా చూస్తుంటాడు ఆనందుడు సంఘస్థవిరుని వంక చూస్తాడు.

ఆనంద:— ప్రభూ! (సంఘస్థవిరుడు ఉలిక్కిపడతాడు. గవాక్షంలోనుండి తిరిగి బయటకు చూస్తాడు. ఆనందుడు తనలెఖ్ఖలపని తాను ప్రారంభిస్తాడు. నందినికి ఇదేమీ తెలియదు. సంఘస్థవిరుడు అటుఇటు తిరగడం ప్రారంభిస్తాడు. ఆనందుడు ఒకసారి నందిని వంకా ఒకసారి సంఘస్థవిరుని వంకా చూస్తూ ఉంటాడు.)

సంఘస్థ:— (ఒకచోట నిలబడి) నందినీ! సంఘ వాతావరణం నీకు ఎలాఉన్నది?

నందిని:— సంఘస్థవిరుని వైపుకు తిరుగుతుంది. ఆ తిరగడంలో ఆమె నున్నని భుజాలూ కాషాయవస్త్రాలలోదాగిఉన్న ఉన్నతవక్షోభాగమూ యౌవన ప్రవాహాన్ని వరదలుకట్టిస్తవి) ప్రభూ! నాహృదయం అతిశాంతంగా ఉన్నది. భావాలు స్థిరంగా చిత్తంవ్యాకులత లేకుండా ఉన్నది.

సంఘస్థ:— (విగ్రహం వంకచూస్తూ) బుద్ధుడే రక్షించాలి!! (ఆవాక్యంవిని నందిని కంపించి పోతుంది. విస్మితదృష్టితో సంఘస్థవిరునివైపు చూస్తుంది. సంఘస్థవిరుడు రెండడుగులు ముందుకువేసి వెళ్ళిపోతాడు. కొంచెంసేపు శాంతి. నేపథ్యంలో బుద్ధం శరణం గచ్ఛామి గంభీరఘోష. నందిని వెళ్ళిపోబోతుంది.

ఆనంద:— (అస్పష్టంగా) సంఘవిధ్వంసనం సమీపంలోనే ఉన్నది.

నందిని:— (ఆశ్చర్యపడి) సంఘ విధ్వంసనమా? (విగ్రహం వైపుచూచి) ఆర్యా! ఏమిటి మీ మాటలు?

ఆనంద:— నేను అసత్యం చెప్పడంలేదు. ఉపాసకురాలా! నాగార్జునుని విద్య మిథ్యకాదు.

నందిని:— (భయంగా) అయితే భ...భవిష్య (హఠాత్తుగా నేపథ్యంలో సంఘస్థవిరుని కంఠధ్వని. స్త్రీలు సంఘంలో ప్రవేశించి సంఘం ఆయుర్దాయాన్ని తగ్గించి వేస్తున్నారని గౌతముడు సెలవిచ్చారు. ఆయన ఆపలేని దానిని నేను ఆపగలనా?) (నందిని ఆనందుని వంకకు తిరిగి) మీరు...మీరు... నా భవిష్యత్తును చెప్పగలరా?

ఆనంద:— ప్రయత్నిస్తాను. నీ వామహస్తం చూపించు (నందిని వామహస్తం చాచిచూపుతుంది) ఆనందుడు కొంతసేపు ఆహస్తాన్నీ రేఖలనూ చూస్తాడు) ఆర్యే! నీవు విరంతువవు—కావు.

నందిని:— (కరుణగా) ఆర్యా! ఎగతాళి చేస్తున్నారా?

ఆనంద:— ఆర్యా! ఆనందుడు ఎగతాళి చేయడం ఎరగనే ఎరగడు. అతని గాంభీర్యం జంబూ ద్వీపమంతా సుప్రసిద్ధం. (ఆగి) నీవు వితంతువవు కావు. నేను ఆనందుడను. బుద్ధుని పై ప్రమాణంచేసి చెప్పగలను. (సంఘస్థవిరుడు లోపలికి ప్రవేశిస్తాడు. ఇద్దరిలో ఎవ్వరూ చూడరు) సాముద్రికశాస్త్రం సత్యమే. నా రేఖాసత్యమే. నీవు వితంతువవు కావు. కావు. కావు.

(నందిని తన చేతిని లాగివేసుకొంటుంది. స్తంభితురాలై ఆనందుని వంక చూస్తుంది. ఆనందుని ముఖంమీద కారుణ్యభావం కనపడుతూ ఉంటుంది. సంఘస్థవిరుడు అగ్నిపాత్ర దగ్గరకు వస్తాడు. అతనిముఖం రక్తరంజితంగా ఉంటుంది. "ఆనంద్!" అని కేక వేస్తాడు. నందినీ ఆనందులిద్దరూ ఒకసారి సంఘస్థవిరుని విస్ఫారిత నేత్రాలతో చూస్తారు. ఆనందుడు తల వొంచుకొంటాడు. నందిని సంఘస్థవిరుని పాదాలదగ్గర మోకరిల్లుతుంది)

నందిని:— ప్రభూ! చిత్తవికారమును దూరంచేసే సంయమం పరిణామంలో శాంతిదాయకము గదా! కాని దానిని అవలంబించడం ఇంత దుఃఖకరమేమి ప్రభూ?

సంఘ:— (ఆమెను చేతులతో పైకి లేవనెత్తి కళ్లలో కళ్ళు పెట్టి) సంఘర్షణలోనే జీవిత బీజములు దాగిఉన్నవి. నిద్రపోవువాడు ఒకసారి ఒత్తిగిలిసుఖాన్ని పొందుతాడు. ఆ ఒత్తిగిల్లడంలో శరీరం నలుగుతుంది, తప్పదు. తన్నివృత్తియే నిజమైన మనశ్శాంతి.

నందిని:— (సంతృప్తి కలుగదు) మనుష్య జీవితంలో చరమసాత్త్విక వృత్తి ఏది దేవా?

సంఘ:— సమ్యక్ జ్ఞాన, సమ్యక్ క్రియలను సమ్మిళితం చేసుకొనడమే జీవితపథంలో పురోగమించడం. (నందినికి సంతృప్తి కలుగదు. నమస్కారం చేసి వెళ్ళిపోతుంది. కొంతసేపు నిశ్శబ్దం. బయట అంధకారం. సంఘస్థవిరుడు చాలా వ్యాకులంగా కనిస్తాడు.)

సంఘ:— ఆనందా! దీపం వెలిగించు.

(ఆనందుడు వెళ్ళిపోతాడు. సంఘస్థవిరుడు చైత్యం దగ్గరకు పోయి అగ్నికరండకం వైపునకు చూస్తాడు. ముఖం భయంకరం మవుతుంది.)

(రెండు గవాక్షాలలో నుండి చంద్రకిరణాలు లోపలికి ప్రవేశిస్తవి. ఇంతలో ఆనందుడు దీపం తీసుకొని లోనికి ప్రవేశిస్తాడు.)

ఆనంద:— గురుదేవా!

సంఘస్థ:— ఆర్య సంఘానికి రోజురోజు కష్టాలు అధికమవుతున్నవి. అనేకమంది భిక్షువులు బౌద్ధధర్మాన్ని వదలివేసి స్మార్తులూ శైవులూ అయినట్లుగా తక్షశిలనుండి వార్త వచ్చినది. (ఆగి) ఇక మనమేమిచేయాలి? సంఘాన్ని రక్షించడం మన కర్తవ్యం. గౌతముని అనుయాయులు ఈ నాడు భయంకరమైన పాపాలను చేయడానికిగూడా వెనుతీయడంలేదు. (వ్యాకులంగా విగ్రహంవైపుకు తిరుగుతాడు)

ఆనంద:— (గంభీరంగా) గురుదేవా! పది సంవత్సరాల వయస్సులోనే నేను తల్లిదండ్రులకు దూరం చేయబడ్డాను. (నేపథ్యంలో క్షీణస్వరంతో బుద్ధం శరణం గచ్ఛామి) నా తల్లిదండ్రులున్నారో లేరో నాకు తెలియదు. ఇప్పటికి పదునాలుగు సంవత్సరాలనుండి సంఘంలో నివసిస్తున్నాను నేను శాస్త్రాభ్యాసంచేశాను. మీరు సర్వశాస్త్రాలూ దీక్షతో నాకు నేర్పించారు. మీ ఆశీర్వాదబలంచేత ఎంతమందినో మహాపండితులను వాదోపవాదంలో ఓడించి వేశాను. (కొంచెం సేపాగి) ఆర్యసంఘ సంచాలకులే శత్రుభయంవలన పరికంపితులైతే ఆర్యావర్తమంతటా అగ్ని జ్వాలలు చెలరేగి బౌద్ధవిహారాలన్నీ ఆ జ్వాలల్లో దగ్ధమైపోతవి, (ఆగి) దేవా! క్షమించండి. ఇదివరలో నేను ఓజనారామప్రబుద్ధసంఘారామసంచాలకుడు, మహాయశస్వి, ప్రచండ విద్వాంసుడు, సత్యవాది, సౌమ్యుడు సంయమి అయిన సంఘస్థవిర బుద్ధభిక్షువు సుడిగాలిలో ఎండుటాకువలె సంచలించి పోవడం చూడలేను.

సంఘ:— (చీత్కారంచేసి) ఆనందా!

ఆనంద:— (ఆగకుండానే) భిక్షువులశరీరం నాశనం కావడం ప్రాకృతిక లక్షణం. మనస్సు చలించడం అనాచారం, అధర్మం మారుని విజయం.

(సంఘస్థవిరుడు గవాక్షాలలో నుండి బయటకు చూస్తాడు)

ఆనంద:— (సౌమ్యంగా) ఆర్యా!

సంఘ:— వత్సా!

ఆనంద:— (నెమ్మదిగా) మీ హృదయం............

ప్రలోభనం వలన ప్రకాశక్షయ మవుతుంది.

సంఘ:— (కఠోరంగా) నాకు నీవు నీతిని నేర్పుతున్నావా? బాలుడా!

ఆనంద.— నేను బాలుడనే.

సంఘ:— ఆనందా! ఇక నీవు వెళ్లు నన్ను ఆలోచించుకోనివ్వు సంఘాన్ని రక్షించాలి, శత్రువులు పెరిగిపోతున్నారు.

ఆనంద:— (వినమ్రంగా) ఆర్యా! మనుష్యుడు తన అంతశ్శత్రువులనుమాని ఎక్కువగా భయపడుతున్నాడు. చుక్కానివిరిగిన నావ నీటిని తానుగా తరించలేదు. తరంగాలదయపై ఆధారపడుతుంది.

(వేగంగా వెళ్ళిపోతాడు. బయట పండువెన్నెల. బయటనుండి ఆకుల గలగల ధ్వనులు వినపడుతుంటవి. (నేపథ్యంలో ఆనందునికంఠధ్వని "మనుష్యుడు అంతశ్శత్రువునుచూచి భయపడుతున్నాడు. అంతశ్శత్రువు........అంతశ్శత్రువు......... అంతశ్శత్రువు. ") నందిని కంఠస్వరం......"మనుష్య జీవితంలో చరమ సాత్వికవృత్తి" ఆనందుని కంఠస్వరం "అంతశ్శత్రువు" నందినికంఠధ్వని...... చరమ సాత్వికవృత్తి, రెండు ధ్వనులూ తమలో తాము పోట్లాడు కొన్నట్లుంటవి. పెద్ద కంచుతాళం ధ్వన్యని మోగుతుంది. వెనకవైపునుండి కంఠధ్వని) బుద్ధభిక్షూ! ఏమిటది? సంఘస్థవిరుడు కంఠధ్వని వినవచ్చిన వైపుకు తిరిగిచూస్తాడు. అతని ముఖంపై జ్యోత్స్నకిరణం తాండవమాడుతుంది.

కంఠధ్వని:—"నీవు జీవితాదర్శాన్నుండి ఇంతకిందకు పడిపోయినావా? (స్థవిరుడు తలవంచు కుంటాడు) నందినిమోహజాలంలో కరంగించితే చిక్కి పోయినావా బుద్ధభిక్షూ!

కుడివైపునుండి ఒక కంఠం:— పెద్దఅట్టహాసంచేస్తుంది. స్థవిరుడు రెండడుగులు ముందుకు వేస్తాడు.) కళలన్నీ సంపాదించటానికి ఆగ్రహంలో కాలువేయడం పాపమా?

(సంఘస్థవిరుడు చిరునవ్వు నవ్వుతాడు)

సంఘం:— అదర్శం పాపంకాదు. నందిని నా వస్తువుకాగూడదా? కావచ్చును. కావచ్చును.

(అతని గంభీర స్వరం నలువైపులా ప్రతిధ్వనిలిస్తుంది)

ఎడమచేతి వైపు కంఠం:— బుద్ధభిక్షువు ఎవరిని ప్రేమించాడు!! కాషాయాలలో వైరాగ్యమే గాని ప్రేమలేదు (కొంచెంసేపాగి) ప్రేమ ఉన్నది. కాని అది సూర్యప్రకాశంలాంటిది. ఒక ఉపాసికకుబదులు వందలాది ఉపాసికలను సంరక్షించే......వారికి మార్గం చూపించే భాగాన్ని భిక్షుసంఘం నీమీద పెట్టింది.

(సంఘస్థవిరుడు పెద్ద గా నవ్వుతాడు)

కుడివైపు కంఠధ్వని:— భిక్షూ! నిన్ను నీవు మోసగించుకొనకు, మోహమును, పాపమును, నీవు ఒక స్త్రీ ఉత్తుంగ పయోధర సౌందర్యాన్ని చూచి ముగ్ధుడవైనావు ....ముగ్ధుడ-వైనావు......ముగ్ధుడ వైనావు...... ముగ్ధుడ వైనావు.

విగ్రహం దగ్గరనుండి:— ఇంకొక బలమైన కంఠస్వరం......సత్యం సత్యమే. ఎంత దాచినా అది దాగదు. దాగదు. (సంఘస్థవిరుడు భయంగా నలువైపులా చూస్తాడు) నేపథ్యంలో నూపురధ్వని.

ఒక సన్నని స్త్రీగొంతుక:— సుందర వస్త్రాలు! సుచికురాలు నక్షోవక్షులు. సౌందర్యం: యౌవనం. బుద్ధభిక్షూ! నందిని.

ఎడమచేతివైపు కంఠం:— అయితే ఏమి?

స్త్రీ గొంతుక:— మనస్సు ఆమెను అపేక్షిస్తున్నది.

ఎడమచేతి వైపు కంఠం:— ఇంకొక ఏ ఉపాసికనూ అపేక్షించడంలేదా? స్త్రీ యెడల లోభమా? ఆలింగనతృష్ణ, క్షణకాలం శరీర ఐక్యత, త్యాగశవచుంబనం. ఇదే గదా నీదాహం? (కొంచం సేపు ఆగి) మాతృగర్భంలో జన్మించావు. ఆమెవరో నీకు తెలియదు. సర్వశాస్త్రాలనూ అభ్యసించావు. వివాహం చేసుకున్నావు. అతిసుందరి భార్యమృతికి వగచి శరీరం నశ్వరమని గుర్తించి నడియౌవనంలోనే భిక్షుకుడవైనావు. ఇన్ని రోజులూ నారీస్వరూపాన్ని మరచి ఉన్నావు (కఠోరంగా) ఈనాడు— ఇన్ని సంవత్సరాల తరువాత— నీలో ఈ అగ్ని ఎందుకు ప్రజ్వలించిందోయీ? ఈ అగ్ని జ్వాలలలో సంఘం భస్మం కావలసిందేనా? (సంఘస్థవిరుడు భయంగా ఆ కంఠస్వని వైపుకు చూస్తాడు.)

ఆనందుని కంఠం:— శరీర విధ్వంసనం ప్రాకృతిక నియమం. కాని మనో- ధ్వంసనం అనాచారం. అధర్మం. పాపం. (సంఘస్థవిరుడు కుడి వైపుకు అడుగు వేస్తాడు. పకరానుండి ఎక్కుపెట్టిన బాణం, ఒక బలమైన హస్తం కనుపిస్తవి. విగ్రహం వైపుకు చూస్తాడు. గౌతముని అభయహస్తం కనపడుతుంది. నేపథ్యంలో— బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మంశరణం గచ్ఛామి, సంఘంశరణం గచ్ఛామి ధ్వని వినపడుతుంది. సంఘస్థవిరుడు గవాక్షంమీద శిరస్సుపెట్టి నిలబడతాడు.

సంఘస్థ:— భగవాన్, నావల్ల సంఘానికి కళంకం రాగూడదు. తెలియక నేనీ క్షమించరాని మహా పాపంచేశాను. ఒకనాడు నడియౌవనంలో మారుని పరాజితునిచేశాను. తిరిగి నాకాబలాన్ని ప్రసాదించు ప్రభూ! (ఏడుస్తాడు) నేపథ్యంలో బుద్ధం శరణంగచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి ధ్వని మనోహరంగా వినపడుతుంది.

(తెరపడుతుంది.)

మూడోదృశ్యం

(రంగాలంకరణ మొదటి దృశ్యం వలెనే. ఏమీ మార్పులేదు. రాత్రి మొదటిజాము. రెండో దృశ్యం గడచిన రెండోరోజు. నందినిదీపంలో వొత్తిని పైకిత్రోస్తూ ఉంటుంది. చైత్యంమీద రెండు అగరు పాత్రలు మాత్రం ఉంటవి. సంఘస్థవిరుడు ఎడమ చేతివైపు గవాక్షంలో నుండి బయటకు చూస్తూ ఉంటాడు. అతని ముఖం మీద వెన్నెల కాంతులు పడుతూ ఉంటవి.)

సంఘ:—(ఆదేశస్థితిలో) ఉపాసకులారా!

నందిని:— ఆర్యా!

సంఘు:—— నీవు ఈరోజు ఉదాసీనంగా ఉన్నావు. కారణం ?

నందిని:—— ప్రతిదానికీ కారణం ఉండడం అవసరమా ప్రభూ ?

సంఘు:—— ప్రతి క్రియా పరిణామానికీ మూలహేతువు కారణమే. అనేక కారణాల వలన అనేక కార్యాలు జరగడం (ఆగిపోతాడు)

నందిని:—— చెప్పినా ప్రయోజన మేముంటుంది ?

సంఘు:—— నీవు రాగద్వేషహీనవు. చెప్పవచ్చును.

నందిని:—— ఆనంద భిక్షువు సంఘం ధ్వంసమైపోవుదినం సమీపించినదని అన్నాడు ప్రభూ !

సంఘు:——(కోపంగా) ఆనందుడా !! (చిరునవ్వు నవ్వుతూ) ఆదినం సమీపిస్తే ఎవరు ఆపగలరు ? ధర్మ విధ్వంసం జరుగదు నందినీ !

నందిని:—— ఆమె ముఖం పైన భయరేఖ కన్పించింది.

సంఘు:——(కనుబొమలు పైకి ఎత్తి) ఎందు వల్ల ? నందిని మాట్లాడదు. (అజ్ఞాత ప్రేరణ వలన విప్ఫారిత నేత్రాలతో నందినిదగ్గరకు వెళ్తాడు. నందిని భయకంపితురాలవుతుంది.)

నందిని:—— ప్రభూ ! ప్రభూ !

సంఘు:—— భయపడకు గౌతముని అభయహస్తం మన శిరస్సులమీద ఉన్నది. మారుడు మనలను ఏమీ చేయలేడు. నీ హృదయంలో నందినీ ! గౌతమునిపై ఒట్టుపెట్టుకొని చెప్పు. (నందిని మౌనంగా తలవంచి వేస్తుంది) ఆదీ సంగతి.

నందిని:—— నేను విగత భర్తృకను కానని ఆనందభిక్షుని జోస్యం. ఆనాటినుండీ నాహృదయంలో ఏదో తృష్ణ కానరాని స్వప్నంవలె ఉప్పొంగుతున్నది.

సంఘు:—— నందినీ ! నీవు నా ఉపదేశాన్ని మన్నించలేవా ? నీవు నిర్భయురాలవు కాలేవా ? (కఠోరంగా) కల్పిత మనుష్య మరుమరీచికలో దోవతప్పనని గౌతముని సాక్షిగా చెప్పు. ఆనందునిజోస్యం ఏమైనా కానీ నీవు కేవలం వైధవ్యబలంమీదనే ఆధారపడి భిక్షుణివి అయినావా ? నీకు పతి లభిస్తే తిరిగి పోతావా ? గౌతమునికి సమర్పింపబడిన నీవు మానవమాత్రునికి వశమవుతావా ? నీవు ఈచాంచల్యానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి.

నందిని:—— నేను సిద్ధమే ప్రభూ!

సంఘు:—— (ఆలోచిస్తూ) నీవు సంఘజీవితంలో తుపానును లేపినావు. మానవునికోసమై రాష్ట్రం మారుతుందా ? ఉపాసకురాలా ! నీవు స్వార్థాన్ని త్యజించాలి. పురుషుడు వృకంలాంటివాడు. ఆతనిమీది ఆసక్తిని నీవు వదలివేయాలి. మహోల్లాసంతో నీవు కాషాయవస్త్రాలను స్వీకరించావు. తిరిగి ఈ అహంకారమేమిటి ? గౌతముని ఉపాసించునామె సామాన్య మానవుని పూజించ సిద్ధమవుతున్నది. ఇది సంఘానికి

సిగ్గుచేటు. నీవు బౌద్ధభిక్షుకురాలవు. నీవు పతితులను ఉద్ధరిస్తావు. లోకకళ్యాణ కారకురాలవవుతావు. నిన్ను నీవు మరచిపోకు. ఒకసారి గౌతముని స్మరించు.

నందిని:— (మంత్రముగ్ధవలె) బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి.

సంఘు:— బుద్ధదేవా! నీ అనుచరులూ, ఉపాసకులూ నిన్ను మరచిపోతున్నారు. వారికి మేలుకొల్పు ప్రభూ! మేలుకొలుపు. (పెద్దగా) బుద్ధం శరణం, ధర్మం శరణం, సంఘం శరణం గచ్ఛామి. నందిని నతశిరస్కురాలై నిష్క్రమిస్తుంది. రెండోవైపునుండి ఆనందుడు తొందరగా ప్రవేశిస్తాడు.)

ఆనంద:— ఆర్యా! నేను సంఘాన్ని వదిలివేయదలచుకొన్నాను. (కంచుతాళం మోగుతుంది)

సంఘు:— (ఆశ్చర్యంగా) ఏమిటి? వదులుకోదలచుకొన్నావా? ఆనందభిక్షూ! నీవు సంఘాన్ని వదిలివేయదలచుకొన్నావా? భిక్షువువై కూడా పదహారు సంవత్సరాలుగా తండ్రివలె నిన్ను పెంచి పెద్దజేసిన నాతో నేనా? నీవు మాట్లాడుతున్నది. గృహవాసనా రహితుడవై ఈ కాషాయాంబరాలను విసర్జిస్తావా? ఆర్యసత్యము, దశశీలా పథము, చీనా, యవద్వీపమూ, సమస్త ప్రపంచమూ ఏ మహాశక్తి ఛాయలో విశ్రాంతిని సంపాదించినదో ఆ మహాశక్తిని వదలి హతభాగ్యుడవై మారునికి లొంగిపోతావా?

ఆనంద:— (శాంతంగా) నేను గృహస్థాశ్రమం స్వీకరించదలచుకొన్నాను. అది పాపం కాదు.

సంఘు:— ఆర్యావర్తంలోని మహామేధావులంతా ఈ రోజు నిజనిష్ఠగా సంఘారామం ముందు శిరస్సు మోకరిస్తున్నారు. ఆనందభిక్షువు ఒక సాధారణ వ్యక్తి కాడు. ఆర్యసంఘం నలువైపులా విపన్మేఘాలు ఆవరిస్తున్నవి. బర్బరులైన యవనులు పురుషపురం, తక్షశిల మొదలగు అనేక బౌద్ధ విహారాలను భస్మీభూతం చేశారు. (బాధపడుతూ) ఆనందా! నీవు వెళ్ళిపోతే ఈ ఆర్యసంఘాన్ని నేను ఒంటరిగా రక్షించగలనా? నీవు నందినిపై ఎందుకు ఇంత ఆసక్తుడవైనావో తెలుసుకొన గోరుచున్నాను.

ఆనంద:— (నిర్వికారంగా) భదంతా! రూపమోహములకు ముందు ఈ రోజు పరాజితుణ్ణి అయినాను. నేనిదివరకెప్పుడూ చూడని దానిని ఈ రోజు చూడ గోరుతున్నాను. (అగి ఆవేశంతో) ఆర్యసంఘం ఒక్క వ్యక్తి మీద మాత్రమే ఆధారపడి ఉంటే అది ఎక్కువకాలం జీవించి ఉండలేదు.

సంఘస్థవిరుడు:— భిక్షూ! నీవు సంఘాన్ని అవమాన పరుస్తున్నావు.

ఆనంద:— (నమ్రతగా) లేదు భిక్షూ!

సంఘు:— నన్ను భిక్షూ! అని సంబోధిస్తున్నావా?

ఆనంద:— (నవ్వుతూ) అగౌరవిస్తున్నానని అనుకొంటున్నారా? మీరు సామాన్య భిక్షువులు

కారు కాబోలు! కాని మనుష్యుడు అందరికంటె పైమెట్టువాడు అతణ్ణి మీరు మతాలలో, విహారాలలో బంధించి ఉంచలేరు.

సంఘు:— (వణుకుతూ) ఆనందా! నీవు స్త్రీ ఆలింగనాభిలాషివై నావు. అదే సుఖమని భావిస్తున్నావు. నీకు సిగ్గుకలగడంలేదా?

ఆనంద:— సిగ్గా? (ఆగి) యశోధర పాపియా? రాహులుని జన్మహేతువు పాపకృత్యమా? మాతృగౌరవం పొందడం పాపమా? (ఆగి) కాదు సంఘస్థవిరా! యౌవనం భిక్షుకావృత్తిని గ్రహించుటకు తగిన వయస్సు కాదు.

సంఘు:— పాపి! నీకు స్త్రీమూర్తి వక్షోజాలలో జీవిత స్వర్గం కనిపిస్తున్నదా? స్త్రీమూర్తి నేత్రాలలో నీకు అమృతం కనపడుతున్నది. నిజానికి అది అమృతంకాదు. విషం. యౌవనం మనిసి, బలంక్షీణింప చేసే ఆత్మనాశనం చేసుకొని నీవు మృత్యు-ముఖంలోనికి ప్రవేశిస్తావు.

ఆనంద:— యౌవనం పాపభూయిష్ఠమైతే ప్రకృతి దాని నెందుకు సృష్టించిందో? ప్రకృతి సత్యం కఠోరమైనదే. దానిని ఉల్లంఘించడం అంతకంటె కఠోరం. నేను వెళ్ళిపోతాను.

సంఘు:— నీవు వెళ్ళలేవు.

ఆనంద:— ఎందువల్ల!

సంఘు:— (కఠోరంగా నవ్వి) సంఘానికి నీవు దానంగా సమర్పింపబడ్డావు. సంఘం నిన్ను పెంచింది.

ఆనంద:— (కోపంతో) నేను మనుష్యుణ్ణి. బలిపశువును కాను. తలవొంచడానికి నేను యజ్ఞపశువును కాను.

సంఘు:— నరాధముడా! సంఘం నిన్ను క్షమించదు. నీతిలేక రాజు న్యాయపరిపాలన చేయవలసి వస్తుంది.

ఆనంద:— న్యాయం? ఏమిటి మీ న్యాయం? మనుష్యుణ్ణి పశువును చేయడమేనా? ఇదే మీ న్యాయమయితే ఆర్యసంఘం ముక్కలు ముక్కలై పోతుంది. గౌతముని చివరి పద చిహ్నాలుసైతం ఆర్యభూమిలో అంతర్ధానమై పోతవి.

సంఘు:— నోరు ముయ్యి.

ఆనంద:— ఓ భిక్షూ! నేను తప్పక వెళ్ళి పోతాను. నన్ను నీవు కారాగారంలో పెట్టించ-వచ్చును. పారి పోకుండా నన్ను నీవు ఆపివేయ వచ్చును. కాని నేను ఇక భిక్షువుగా ఉండడం అసంభవం. (సంఘస్థవిరుడు పిడికిలి బిగించి క్రోధంతో ఆనందుని దగ్గరకు వెళ్ళుతాడు) నందిని గూడా నాతో సంఘాన్ని వదలి వేస్తుంది.

సంఘు:— నందినిగూడా సంఘాన్ని వదలుతున్నదా? (సంఘస్థవిరుడు నిర్విణ్ణుడవుతాడు)

ఆనంద:—(పకపకా నవ్వుతూ) ఏమి సంఘస్థవిరా! స్త్రీ పాపరూపిణి. ఆలింగనం విషతుల్యం. నందిని పేరు వినగానే అట్లా నిర్విణ్ణులైనారేమిటి? (కఠోరంగా) నందినికూడా ఆశ్రమాన్ని వదలి వేస్తుంది. నీవు ఆమెపై అసూయాపరుడవని నాకు తెలుసును. నీ మోసం ఆమెదగ్గిర సాగదు.

సంఘు:— నందిని ఒక అగ్ని. ఆ అగ్ని సంఘాన్ని భస్మం చేయగలదు.

ఆనంద:—(ఉత్ఫుల్లుడుగా) సంఘస్థవిరునికి జయమగుగాక. ఆయన ఈరోజు ఒక కటు సత్యాన్ని గుర్తించాడు. ఆ అగ్నిజ్వాలలో ఆయన అభిమానమనే రెక్కలు కాలి మసి అయి పోయినవి.

(సంఘస్థవిరుడు వ్యాకులంగా ఆనందుని వంక చూస్తాడు. నిమ్మళంగా ఎడమచేతి వైపున ఉన్న ఓ స్తంభం చాటుకు వెళ్లి పోతాడు. ఆనందుడు విజయోన్మాదము తో నలువైపులా చూస్తాడు. నేపథ్యంలో బుద్ధం శరణం గచ్ఛామి అని గంభీర ధ్వని వినబడుతుంది. ఒక నిముషం విగ్రహాన్నిచూస్తూ ఆనందుడు పిచ్చివాని లాగా నవ్వుతాడు. నందిని రెండు అగరుపాత్రలు తీసుకొని ప్రవేశిస్తుంది. ఆనందుని చూచి ఆశ్చర్యపడుతుంది. అగరుపాత్రలను క్రిందపెడుతుంది)

ఆనంద:—(ఉద్రేకం తగ్గుతుంది) నందినీ! (నందిని దగ్గరకు వస్తుంది. ఆమెతో ఏమో చెప్ప బోతాడు, చెప్పలేడు. ప్రయత్నపూర్వకంగా) న... న...... నందినీ! నేను నీతో కొన్ని మాటలు చెప్పదలచుకొన్నాను. దానిమీద నీ నా జీవితాలు రెండూ ఆధారపడి ఉన్నవి.

నందిని:—(చకితురాలై) ఏమిటి ఆమాటలు?

ఆనంద:—(ధైర్యంగా) నేను నీ భర్తను. నందినీ! (నేపథ్యంలో తాళం పెద్దగా మోగు తుంది)

నందిని:—ఆర్యా! (కఠోరంగా) భిక్షూ! నీవు ఉపాసికను అవమానిస్తున్నావు.

ఆనంద:—(నమ్రతగా) ఆకాల వైధవ్యం అసత్యం. (సంఘస్థవిరుడు అంధకారంలోనికి వచ్చి నిలబడతాడు) ఇది నీ అజ్ఞానం. పర్వతంమీదనుండి క్రిందకు దిగే మార్గం నీకు కానరాలేదు. అందువలన పర్వతం మీదనుండి క్రిందకు దొర్లడానికి ప్రయత్నం చేస్తున్నావు

నందిని:—(కోపంగా) నీకు పిచ్చి ఎక్కినది.

ఆనంద:—భర్త అనుజ్ఞ లేనిదే ఆర్యసంఘంలో ఏ స్త్రీ ఉపాసిక కాలేదు. కాగూడదు.

నందిని:—కోపంగా సంఘానికి దానంగా సమర్పించబడిన వ్యక్తికి ఉపాసికకు అనుమతినిచ్చే అధికారం ఎక్కడిదయ్యా!

ఆనంద — అదికాదు.

నందిని — బౌద్ధభిక్షూ ! నీవు నన్ను పిచ్చిదానిని చేస్తున్నావు. (కొంచెంసేపు ఆగి) ఆర్య సంఘంలో మహామేధావిఅని పేర్గాంచిన ఆనందభిక్షువు తన సర్వస్వాన్నీ త్యజించి నన్ను చేపట్టుటకు పూనుకొన్నాడు. అదిసరే, నాతల్లి పేరేమిటి ? చెప్పు భిక్షూ !

ఆనంద — నీతల్లి పేరు చంద్రభాగ. నీతండ్రి పేరు అవలోకితేశ్వరుడు. నాతండ్రి పేరు చంద్రసేనుడు. నాతల్లి విజనవతి. పదిసంవత్సరాల వయస్సులో నన్ను దొంగలు అపహరించి చివరకు ఈ సంఘానికి దానంగా సమర్పించారు. నీతండ్రి ఉజ్జయిని నుండి తిరిగి మణిభద్రుని దగ్గరకు వెళ్ళే సమయంలో మనకిద్దరికి వివాహం జరిగింది. అవలోకితేశ్వర చంద్రసేనులిద్దరూ జావాతో వ్యాపారంచేయవలెనని అనుకున్నారు.

నందిని — భిక్షూ ! నేనేమిచేయాలో నాకేమీ తోచడంలేదు. నీవు... నీవు... నా...... కాదు, కాదు. (శూన్యంలోనికి చూచి) జ్యోతిష్యప్రభావం వలన నీవీ విషయాలన్నీ తెలుసుకొనలేదు గదా ?

ఆనంద — నందినీ ! జ్యోతిష్యం పేర్లను చెప్పదు. పద. నందినీ ! ఈ సంఘంలో మనంకలిసి ఉండలేము. ఈ సంఘం యౌవనం పాపం, ప్రేమ పాపం అంటుంది. నాకు ఆ పాపమే కావాలి. నాజీవితం ఎండిపోయిన మానువలె శుష్కంగా నీరసంగా ఉండటం నాకు ఇష్టంలేదు. సంవత్సరాలుగా నీవు నాకై నిరీక్షించి, దు:ఖాలను సహించి, అపజయాన్ని జయమనిభావించి తలవొంచావు. పోగొట్టుకొన్న రత్న రాశి తిరిగి నీకు లభించింది. నందినీ ! ఇక నీవూ నేనూ, నేనూ నీవూను. ఎవరి కొరకై నీవూ నీతల్లీ ఏడ్చి ఏడ్చి కళ్లు పోగొట్టుకొన్నారో ఆతడు నీజీవిత సుఖ స్వర్గద్వారాన్ని తెరవమని యాచిస్తున్నాడు. (ఇద్దరూ ఒకరినొకరు నిర్నిమేష దృష్టితో చూస్తుంటారు)

నందిని — (దీర్ఘంగా నిట్టూర్చి) నీవు నాదేవతవేకాని ఆర్యసంఘం ఏమనుకొంటుందో !! వారికి మనమాటమీద విశ్వాసం కలుగుతుందా ? (సిగ్గుగా) కాదు. ఆర్యా ! ఇక జీవితశేష మెంతవున్నది ? రూపలాలసను వదలివేద్దాము.

ఆనంద — రూపలాలసా ? నందినీ ! పరవశత్వానికి రూపమేది ఉన్నా మనోసౌందర్యం ఉండదు. (ఆగి) పురుషునిచూస్తే అసహ్యం కలుగుతున్నదని నీవు గుండెమీద చెయి వేసుకొని చెప్పగలవా ? (నమ్రతతో ఆమెచేతిని తనచేతిలోనికి తీసుకొని) స్వరలహరుల ఆరోహావరోహణలవలెనున్న ఈ మృణాల కోమల బాహువల్లరులు, పరిస్థితిజన్యములైన వైషమ్యరూప మేఘపటలాలలో దాగిన ఈ చంద్రముఖం,—

నీ అంతులేని సౌందర్యం !! నందినీ ! నీ ఈ సౌందర్యం కాషాయవస్త్రాల పాలై ఆక్రందనం చేయడానికేనా ?

నందిని — (చేయి విడిపించుకొని) పునర్జన్మ, పరలోకశృంఖలాలను అకారణంగా తెంచివేయడంలో ఔచిత్యమేమున్నది భిక్షూ !

ఆనంద — నందినీ ! మార్గం మరచిపోకు. ఆత్మవంచన చేసుకోవడం వలన ప్రయోజనం లేదు. పరలోకం కేవలం ఒక కల్పన. ఒక ఊహ. అది ప్రత్యక్షరూపం కాదు. సంఘస్థాపకుడు నీకు పరలోకవిశ్వాసాన్ని కలుగజేశాడు. సంఘస్థాపకునికి ఈ పరలోకజ్ఞానం ఏవిధంగా లభించిందో ఆలోచించు. ఎవరో చెప్పితే విన్నాడు. ఆ చెప్పినవాడు కూడా ఎవరిదగ్గరనో విన్నబాపతే. పరలోకాన్ని స్వయంగాచూచి ఇది నిజమేనని ఎవరైనా చెప్పిన వారున్నారా ? ఇలాంటి ఊహను ఆధారం చేసుకొని ప్రత్యక్ష స్థూలజీవితాన్ని హోమంచేసుకోనడం తెలివిగలపని కానేరదు.

నందిని — అయినా—...

ఆనంద — ఇంకా అయినా ఏమిటి ? మృత్యువు తరువాత నీవు ఏవిధంగా పరలోకాన్ని చేరగలవు ? జీవాత్మతోనేనా ? ఈ జీవాత్మ కేవలం ఒక పాషండం. మనుష్యునిలోని ఆలోచనానుభూతులశక్తి ఈ స్థూలశరీరం తోలూపు సూక్ష్మక్రియ. స్థూలరూపమైన పుష్పంలో ఉన్న సూక్ష్మ సుగంధం. తైలము, వొత్తి రెండింటి కలయవలన బయలుదేరిన ప్రకాశం అది. నిర్వాణం తరువాత దీపప్రకాశం ఉంటుందా ? సూర్యదీపములు రెండూ అంతర్ధానమైనతరువాత ప్రకాశ మెక్కడ ఉంటుంది ? జీవునికంటె వేరైన ఆత్మలేదు. తన్నిర్మాణ ప్రయత్నం చేయడం వ్యర్థం. ఇతరులుచెప్పిన మాటలను గుడ్డిగా విశ్వసించక నీ అనుభూతుల్ని తేల్చుకొనుటకు ప్రయత్నించు. నందినీ ! స్వానుభూతియే జీవిత పరమసత్యం. ఈ ప్రపంచమే సత్యమైనది. నేను సత్యం, నీవుసత్యం. నీ,నా అస్తిత్వ సంబంధం సత్యమైనది.

నందిని — కాని, శరీరం నశ్వరం. శరీరంద్వారా లభించే సుఖాలుగూడా నశ్వరాలే.

ఆనంద — (చిరునవ్వు నవ్వుతూ) అమరత్వాన్ని కాంక్షిస్తున్నావా ? భ్రమవలన దేనిని నాశనమని అంటున్నావో అదికేవలం పరివర్తనం మాత్రమే. కేవలం మనుష్యుడు అమరుడు. అంతే. వెయ్యిసంవత్సరాలక్రింద అతడు జీవించి ఉన్నాడు. అతడు నేటికీ అమరుడే. వెయ్యిసంవత్సరాల తర్వాతగూడా అతడు అమరుడుగానే ఉంటాడు. నందినీ ! సంతతి రూపంలో మనుష్యుడు అమరత్వాన్ని పొందుతున్నాడు.

నందిని — ఏమైనాకానీ, భిక్షూ ! నేను గౌతమోపాసికను. నీవు రూప, యౌవన లోభంలో పడి జీవితంలోని ఉన్నతాదర్శాలను మరచిపోయి బురదలో కాలుపెట్ట బోతు

న్నావు. నేను గౌతముని సాక్షిగా నా శరీర ప్రాణాలను బుద్ధదేవునికి సమర్పించాను. నేనెక్కడికీపోను. (తాళం మోగుతుంది ఆనందుడు తన శిరస్సుపట్టుకొని నందినీ ! అని పెద్దగా కేకవేస్తాడు. నెమ్మదిగా కూర్చుంటాడు. స్మృతితప్పిపోతాడు. నందిని ఆనందుని శిరస్సును తన వొడిలోనికి తీసుకుంటుంది. పమిట చెరుగుతో గాలి వీస్తుంటుంది. సంఘస్థవిరుడు వెనుకనుండి ప్రవేశిస్తాడు. చాలా కోపంగా ఉంటాడు. వెనుకనుండి తాళం మోగుతుంది. ఆనందుడు నెమ్మదిగా నేదదీరి లేచి కూర్చుంటాడు. నందిని లేచి అపరాధివలె ఒకమూల నిలబడుతుంది)

సంఘు — మహా మేధావుల బుద్ధి, తేజోవిహీనాలైన నరకంకాళాల భారాన్ని వహించేటట్లూ, మానవ జీవితానికి అభిశాపరూపంలో మహావిషంవ్యాపించేటట్లూ చేసిన బాధ్యత నీమీద ఉన్నది. నందినీ ! బుద్ధదేవుని చరణముల స్పృశించి నేను చెప్పేది అసత్యమేమో ఆలోచించుము నందినీ ! (నందిని మౌనంగానే ఉంటుంది)

ఆనంద — (ఉద్రేజితుడై) తనను తాను మోసగించుకోనడం మానవ ధర్మమా అని తమను నేను ప్రశ్నిస్తున్నాను.

సంఘు — (చిరునవ్వు నవ్వి) ఆనందా ! మారుడు నిన్ను జయించి వేశాడు.

ఆనంద — మీరు ఇతరులను మోసగించ వచ్చును కాని ఆనందుని మోసగించలేరు. ఆనందుని నేత్రాలలో తేజస్సు క్షీణించలేదు. సంఘంలో నందిని అవమానించ బడితే చూస్తూ ఊరుకోనేవారు పశువులన్న మాట.

సంఘు — వివేకహీనుడా ! నీవు స్త్రీ వ్యామోహంలో చిక్కుకొన్నావు

ఆనంద — మీమనస్సులోని ఆసక్తిని నామీద మోపుతున్నారు.

సంఘు — (నవ్వి) నా ఆసక్తినా ? నీవు నందినిపై ఆసక్తుడవు కావేనా ?

ఆనంద — ఈ సంఘం పవిత్రంగాలేదు.

సంఘు — (గర్జిస్తూ) నీవు ! నీవు ఈ సంఘం పవిత్రంగా లేదని అంటున్నావా ? కామవాసనా ఘృణితకీటకమా ! నీకు శిక్ష లభిస్తుంది. ఈ పాపాచరణకంతటికీ నీవే కారణం. గౌతమోపాసకులకు నీతో పనిలేదు. నిప్పునవ్వును ఇంట్లో ఎవరు దాచుకొంటారు !

ఆనంద — అయితే సంఘంలో మనుష్యులు గాక గడ్డిపోచలు నివసిస్తున్నవా ?

సంఘు — నీవు అగ్నికంటె భయంకరుడవు.

ఆనంద — (పెద్దగా) సంఘస్థవిరా ! నీ బుద్ధి భ్రష్టమైనది. (నేపథ్యంలో గుర్రపు డెక్కల చప్పుడు వినపడుతుంది)

సంఘు — నాకు నీ ఉపదేశాలతోనూ, బెదిరింపులతోనూ పనిలేదు (నందినితో) నందినీ ! నీవు వెళ్లి నీపని చూచుకో. వెళ్లు.

ఆనంద— నేను నందినిని నాతో తీసుకొని పోతున్నాను.

సంఘు— నీవు ఒక పవిత్రురాలిని పాపకూపంలో తోసుకువలెనని చూస్తున్నావా? కాని ఆపని ఎన్నటికీ జరుగదు. నీవు వెళ్లు. నందిని యిక్కడే ఉంటుంది. (చైత్యం దగ్గరకు వెళ్లుతాడు)

ఆనంద— సంఘస్థవిరా! (పళ్లుకొరికి) నీవు నన్ను మోసగించలేవు. నందిని నాభార్య. ఆమెతో నాకు వివాహం జరిగింది. నీవు ఆమెను భ్రమలో పడవేశావు.

సంఘు— నందిని ఇక్కడే ఉంటుంది.

ఆనంద— ఎందుకు ఉంటుంది? నీ కుత్సిత కాముక ప్రవృత్తి శమనానికా? ఏది నీత్యాగం? ఎక్కడనీ వైరాగ్యం?.........

సంఘు— ఆనందా!

ఆనంద— నీవు నందినిని ఏ పుణ్యశిఖరాల మీదకు తీసుకొనిపోతావో చెప్పు. పాపండుడా! ఉపాసికలు శీలభ్రష్టలై, నీవంటి అనాచారుల పాలబడుతుంటే ఆర్యసంఘం చూస్తూ కూర్చుంటుందా? దానికేమీ బాధ్యత లేదా? నందినీ! ఇక్కడ నీ స్త్రీత్వం సురక్షితంకాదు. ఏ నిమిషాన్నైనా ఈ కాలోరగం నిన్ను కాటు వేయగలదు. నీ జీవిత శక్తిని పీల్చివేయగలదు. నీవు నాతో రాక తప్పదు. (ముందుకు వెళ్లి నందిని చెయి పట్టుకొంటాడు. సంఘస్థవిరుడు అగ్నిపర్వతం అయిపోతాడు. చైత్యం మీద ఉన్న అగరుపాత్రను ఆనందుని మీదకు విసరివేస్తాడు. ఆనందుని తలకు దెబ్బతగులుతుంది. రక్తం జల జలా కారుతుంది, (నేపథ్యంలో కోలాహలం ఎక్కువవుతుంది. ఎడమవైపునుండి విచిత్ర ధ్వనులు వినిపిస్తవి. విరిగిన, పడిపోయిన ధ్వనులూ, ఆర్తుల ఆక్రందనాలూ వినిపిస్తవి. అగ్నిపాత్రలు చల్లబడి పోతుంటవి,

(సంఘస్థవిరుడు నందినిని పక్కకులాగుకొని పోవలెనని ప్రయత్నిస్తాడు. కాని యవన సైనికులు విచ్చు కత్తులతో ప్రవేశిస్తారు. సంఘస్థవిరునికి తీవ్రంగా కత్తి దెబ్బ తగులుతుంది. నందినీ! నందినీ! అని అరుస్తూ అతడు ప్రాణాలు విడుస్తాడు.

సైనికులు బుద్ధుని విగ్రహాన్ని పగలగొడతారు. ఆ విగ్రహంలోనుండి రత్నాలు బయట పడతవి. సైనికులు రత్నాలు రత్నాలు అని అరుస్తారు. పుస్తకాలు నలువైపులా విసరివేయబడతవి. నందిని సైనికుని తోపుకు క్రిందపడిపోతుంది. నందినికి దెబ్బతగులుతుంది. యవనసైనికులు రత్నాలు తీసుకొని వెళ్లిపోతారు. నందిని ఆనందుని చేతిలోనికి తీసుకొంటుంది,

నందిని— (ఏడుస్తూ) నీవు లేంది నాకు ఆస్తిత్వమే లేదు. నీ మాటలు నేను అంగీకరించలేను. నేను నీ భార్యను. నందినిని. నందినిని. నిన్ను వదలి నేను ఇంకా ఎక్కడకు పోగలను ఆనందా? (పడిపోతుంది) (ఆనందుడు మూలుగుతూ లేస్తాడు. తనపక్కన పడిఉన్న శవాన్ని గుర్తిస్తాడు.

ఆనంద— నందినీ! నందినీ!

తెర పడిపోతుంది.

(పుస్తక పరిచయానికి రెండు పుస్తకాలు పంపాలి —సం—)

సాధన—(కథానికల సంపుటి)

ప్రచురణ:—సాధన సమితి హైదరాబాద్—వెల: ఒక రూపాయి

ప్రాప్తి స్థానం: సాధన సమితి కార్యాలయం, 7-4 / B D, ఇసామియా బజారు.

ఆంధ్రవిద్యా భూషితులైన యువకులచే 1953 లో స్థాపించబడి కథకులు అధిక సంఖ్యాకులుగల సాధనసమితి కొన్ని ఉత్తమమైన ప్రయోగాలను ప్రకటించింది. ఈ సమితి ఇదివరలో "పాలవెల్లి" "గంగవ్వ" అను కథల సంపుటాలను సాహితీలోకాని కందించి కథానికా సాహిత్యానికి గణనీయమైన సేవచేసింది. ఇప్పుడు వెలువడిన "సాధన" పూర్వపు రెండు ప్రచురణలకంటె మెరుగుగా ఉంది. ఇందులో 13 మంచి కథకుల రచనలున్నవి.

ఈ సంపుటిలో చేర్చబడిన కథలన్నీ ఉత్తమమైనవని చెప్పలేము. కొందరు కొత్తకథకుల రచనలుకూడా దీనిలో ఉన్నవి. అయితే ఇవి కథారచనాభ్యాసంలో ఆయా కథకుల సాధనను మాత్రం వ్యక్తపరుస్తున్నవి. ఈ సంపుటిలో కథకుల సంక్షిప్త పరిచయాలనుకూడా చేర్చినట్లయితే బాగుండేది.

కీ॥ శే॥ సురవరం ప్రతాపరెడ్డి గారు వ్రాసిన "వింతవిడాకులు" అనుకథ హైదరాబాదు రాష్ట్ర ప్రాతవ్యవస్థలో తెలంగాణా పల్లెజీవనంలోని ఒకానొక కుటుంబగాధను వాస్తవికంగా, అత్యంత హాస్యభరితంగా చెబుతున్నది. యాభైఏండ్ల పెండ్లికొడుకు చంద్రయ్య పడ్డ పాట్లు, [illegible] ఎత్తులు, కమలమ్మ మనస్సు, గోలకొండ పత్రికలో పడ్డవార్తను ఆధారంగా తీసుకొని కమలమ్మను భర్తతో విడాకు లిప్పించి, యువకుడైన రంగనాయకులకిచ్చి ఆమెకు పునర్వివాహంచేయడం మొదలైన ఘట్టాలన్నీ కథలో చమత్కారంగా చిత్రించబడ్డాయి. ఈ కథద్వారా యువతీయువకుల వివాహానికి కులం ప్రధానం కాదనీ, పడుచు పిల్లకు పడుచువాడే వరుడు కావలెననీ సంఘానికి స్పష్టంగా చెప్పబడింది. అచ్చమైన తెలంగాణా కథలని చెప్పదగిన కొద్ది కథలలో ఇది అగ్రగణ్యమైనది.

"ఊరు—అడవి" "ఎదురుదెబ్బ" అనే కథలు సంఘ నైజమును, వెర్రి మూర్ఖ కట్టుబాట్లను బహిష్కృతంచేసే ఉద్దేశంతో వ్రాయబడినప్పటికీ కథాసంఘటనరీత్యా సామాన్యమా అనిపిస్తాయి. హైదరాబాదుపై పోలీసుచర్యానంతరం వ్రాయబడిన శ్రీ కాళోజి నారాయణ రావుగారి "లంకాపునరుద్ధరణ" అనుకథ, రామాయణ కథారూపంలో వ్యంగ్యంగా చెప్పబడిన హైదరాబాదు రాష్ట్రంపై పోలీసుచర్యానంతర వాస్తవ గాధ. కథకుని రాజకీయ పరిశీలనాశక్తికీ, ఊహాపటిమకూ ఈ కథ చక్కని తార్కాణం. నిజంగా ఇది శాశ్వతమైన చారిత్రక విలువ సంపాదించుకొంది. ఇక romantic కథలలో నందగిరి ఇందిరాదేవిగారు రచించిన "పిచ్చి" అనుకథ ఉన్నతశిఖరాల నందుకొంది. ఈకథని చదవగానే యావదాంధ్రంలో మరో రచయిత్రి ఎవరైనా ఇంతటి శృంగార పూరితమైన కథ వ్రాశారా అనే ప్రశ్న చదువరికి కలుగడం సహజం. కథలో ఆసాంతం చలంగారి రచనాధోరణి కనిపిస్తుంది. ఒకచోట "దగ్గరకు వెళ్ళాను. ఇదివరకే engaged అయిన ఆతన్ని నాతో ఈ సాయంకాలం గడపమని ఎట్లా అడగాలో తెలిసింది కాదు" అంటుంది విజయ. ఇటికాల నీలకంఠరావు గారు "ఎంతబాగుండు"

ఆనే కథలో సంక్రాంతి పురుషుని ప్రస్తావన తెచ్చారు. సంక్రాంతి పురుషుడు ఏమెక్కి వస్తాడో ఆసంవత్సరం ఆ జంతువుకు నాశనమవుతా యంటారు "నల్లుల్ని ఎక్కి వస్తే బాగుండు, చచ్చిపోతున్నాం వీటితో" అంటుంది ఇంటావిడ. సాంసారిక జీవనంలోని సునిశితమైన హాస్యం ఈ చిన్న కథలో వ్యక్తం చేయబడింది.

మొత్తంమీద ఈ కథల సంపుటి తెలంగాణా కథకుల రచనా పాటవాన్ని తెలుగు చదువరులకు తెలియపరచుటకు ఉపయోగ పడడమేగాక ఈ కథకులు ఇంకా ఉత్తమ ప్రమాణాలను సాధించడానికి కూడా ప్రోత్సాహమిస్తున్నది. త్వరలో ఈ సమితివారు తొలిపలుకులో తెలిపినట్లుగా రెండవ సంపుటాన్ని కూడా ఆంధ్ర పాఠకలోకానికి అందజేయ గలరని ఆశిస్తాను.

— డి. రా.

గోదావరి జలప్రళయం

("అఖండ కావ్య తరంగిణి")

రచన:— సోమసుందర్

వెల:—అమ్మకానికి కాదు, విరాళానికే — అయినా కనీసధర అర్ధరూపాయి.

ప్రతులకు:— కళాకేళీ ప్రచారణాలయం,— శామల్ కోట.

కనీ వినీ ఎరుగనంతగా పొంగి, పట్టణాలను, పల్లెలను పంటపొలాలను వరదబీభత్సంలో ముంచెత్తి రెండు జిల్లాల ఆంధ్రప్రజను మహావిపత్తుకు తెచ్చిపెట్టిన గోదావరి ఉప్పెన దేశీయులంతా ఎరిగినదే. ఆప్రళయాన్ని కండ్లారా చూచిన కవి సోమసుందర్‌గారు గోదావరినదిని సంబోధిస్తూ ఈ చిన్న కావ్యాన్ని వ్రాశారు:


ఊళ్ళూ బీళ్ళూ పొలాలు, మళ్ళూ మాన్యాల్ ధవాలు
పాకలు పూరిళ్ళు పురులు, వాకలు డాములు సొమ్ములు
ఏళ్ళూ పూళ్ళుగమారిచి. కొల్లగొట్టినావు తల్లి.

అంటూ వరద దెబ్బవల్ల కలిగిన అపారనష్టాన్ని వర్ణించి, వేలకొలది సంవత్సరాల గోదావరినది ఉజ్జ్వల ఇతిహాసాన్ని జ్ఞప్తికి తెస్తూ సంక్షుభిత హృదయంతో అంటాడు రచయిత:

వందలాదీ కవులు వర్ణించలేదా, చల్లనీతల్లివని నుతియించలేదా
ఇది యేమిన్యాయమే ఓతల్లిగోదా ? నీకీర్తిపన్నీరు లవణాబ్ధిపాలా
ఏటిపాయలు యేడు వైతరణీనదులా, యేడునాల్గాల బ్రహ్మరాక్షసీ గోదా !

కవి తాను నివసిస్తున్న ప్రాంతంలో వచ్చిన ప్రళయాన్ని చూచి హృదయంలో పెల్లుబికిన భావతరంగాలను, శోకతరంగాలను ఈ విధంగా పాఠకలోకానికి అందించాడు. దీనిలో ఉత్తమమైన కవిత, సున్నితమైన భావాలు చెప్పుకోనదగినంతగా లేకపోవచ్చు, కాని హృదయాలను కలచివేసిన ఒక విషాద సన్నివేశ చిత్రం మాత్రం ఇందులో ఉన్నది.

— డి. రా.



19 వ గుహా ముఖద్వారము అజంతా

Courtesy of the Archaeological Dept., Hyd-Dn.

Edited, Printed and Published by V. Anjaneya Sharma, 3-7 Residency Road
Title Printed at The Modern Printing House, 51, Jambagh Road, Hyd-Dn.